ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:257 సోమవారం 10-11-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ఉగ్ర కుట్ర భగ్నం..

**హైదరాబాద్ (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** దేశ వ్యాప్తంగా వివిద నగరాల్లో ఉగ్ర దాడులకు పన్నిన కుట్రను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్(ఏటీఎస్) అధికారులు భగ్నం చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఒక డాక్టర్‌తోపాటు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. గుజరాత్ ఏటీఎస్ డీఐజీ సునీల్ జోషి ఆదివారం నాడు విలేకరులకు తెలిపిన సమాచారం ప్రకారం.. ప్రమాదకర రసాయనాలు, ఆధునిక ఆయుధాలతో భారీ ఉగ్రదాడికి కుట్ర చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్(35), ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అజాద్ సులేమాన్ షేక్, మహమ్మద్ సుహెయల్ మహమ్మద్ సలీమ్‌లను అరెస్టు చేశారు. మొహియుద్దీన్‌ను గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ నెల 7న రెండు గ్లోక్ పిస్టళ్లు, ఒక బెరెట్టా పిస్టల్, 30 లైవ్ కార్ట్రిడ్జ్‌లు, నాలుగు లీటర్ల కాస్టర్ ఆయిల్, రిసిన్ తయారీకి వాడే ముడి పదార్థాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. విచారణలో తాను గాంధీనగర్ జిల్లాలో మారుమూల ఉన్న కలాల్ ప్రాంతంలో ఈ ఆయుధాలను



అందుకున్నట్లు అతడు వెల్లడించాడు. ఉగ్ర కార్యకలాపాలు చేపట్టేందుకే వీటిని సేకరిస్తున్నట్లు తెలిపాడు. ఆన్‌లైన్‌లో కన్సల్టెంట్ డాక్టర్‌గా పనిచేసే క్రమంలో ఉగ్రవాదులతో ఇతడికి పరిచయం ఏర్పడింది. ఐఎసకేపీ(ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్)కు చెందిన అబూ ఖదీజా(ఆఫ్ఘనిస్థాన్) ఇతడితో సంప్రదింపులు జరుపుతున్నాడని గుర్తించారు. ఖదీజాకు పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయి. చైనాలో వైద్యవిద్య చదివిన మొహియుద్దీన్ దేశంలో భారీ ఉగ్రదాడులు జరిపేందుకు అత్యంత విషపూరితమైన రిసిన్‌ను తయారుచేసే పనిలో ఉన్నట్లు గుజరాత్ ఏటీఎస్ డీఐజీ చెప్పారు. అతడి ఫోన్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా అతడికి ఆయుధాలు అందించిన యూపీకి చెందిన అజాద్ సులేమాన్ షేక్, మహమ్మద్ సుహెయల్ మహమ్మద్ సలీమ్‌లను గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో అరెస్టు చేశారు. రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్‌లో సేకరించిన ఆయుధాలను వీరు మొహియుద్దీన్‌కు అందించారు. పాకిస్థాన్‌లోని వీరి హ్యాండ్లర్ డ్రోన్ ద్వారా ఆ ఆయుధాలను పంపాడని డీఐజీ వెల్లడించారు. కాగా వీరు ఉగ్రదాడులు జరిపేందుకు లఖ్‌నవూ, ఢిల్లీ, అహ్మదాబాద్‌లలోని పలు రద్దీ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారు. మొహియుద్దీన్ అరెస్టుతో నగరంలోని రాజేంద్రనగర్ సర్కిల్ ఫోర్ట్‌వ్యూ కాలనీవాసులు ఉలిక్కిపడ్డారు. ఇతడు నివాసం ఉంటున్నది ఈ కాలనీలోనే. ఉప్పర్‌పల్లి ఫోర్ట్‌వ్యూ కాలనీ రోడ్డు నెంబరు 9లోని ఆషాద్ మంజిల్ మొదటి అంతస్తులో ఇతడు నివాసం ఉంటున్నట్లు సమాచారం.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో లోకేష్ భేటీ

**- బీహార్ ఎన్నికల ప్రచారంలో కీలకంగా మారిన ప్రధాన్**
**- ధర్మేంద్ర ప్రధాన్ కు మంత్రి లోకేష్ అభినందనలు**

**పాట్నా (బీహార్) నవంబర్ 9 :** కేంద్ర విద్యాశాఖ మంత్రి, బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచారకర్త ధర్మేంద్ర ప్రధాన్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాట్నాలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బీహార్ లో ఎన్ డీఏ విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారు. గతేడాది హర్యానా, ఒడిశా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయంలో ప్రధాన్ కీలక పాత్ర వహించారు. ఇప్పుడు బీహార్ లో ఎన్ డీఏ విజయం కోసం తీవ్రంగా కృషిచేస్తున్నారు. బీహార్ లో మరోమారు ఎన్ డీఏ సర్కారును గెలిపించేందుకు ప్రధాన్ చేస్తున్న నిర్మాణాత్మక కృషిని మంత్రి లోకేష్ అభినందించారు. బీహార్ లో మరోమారు ఎన్ డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగలదన్న నమ్మకాన్ని లోకేష్ వ్యక్తంచేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్, కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.

### ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని
## సందర్శించిన పవన్ కళ్యాణ్

- కుంకీ ఏనుగుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించిన ఉప ముఖ్యమంత్రి
- ఆకట్టుకున్న మదపుటేనుగులను కట్టడి చేసే విన్యాసం
- కుంకీలకు స్వయంగా ఆహారం అందించిన పవన్ కళ్యాణ్
- కుంకీల బాధ్యత చూసే మావటీలకి ఉప ముఖ్యమంత్రి రూ.50 వేలు బహుమానం
- మియావకీ ఫారెస్ట్ ప్లాంటేషన్ కు శ్రీకారం
- అధునాతన సోలార్ ఫెన్సింగ్ వ్యవస్థకు పునాది రాయి



2లో

**చిత్తూరు జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** మదపుటేనుగుల దాడుల నుంచి పంట పొలాలను, మనుషులను రక్షించేందుకు ప్రత్యేకంగా కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ కు తీసుకువచ్చిన కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదివారం సందర్శించారు. ఆదివారం, చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, ముసలమడుగు వద్ద ఉన్న శిక్షణ కేంద్రానికి విచ్చేసిన ఆయన ఏనుగుల శిక్షణ, సంరక్షణ తదితర అంశాలను స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక నుంచి తెచ్చిన నాలుగు కుంకీ ఏనుగులతో పాటు గతంలో ఇదే శిక్షణ కేంద్రంలో ఉన్న మూడు కుంకీలు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాయి. శిక్షణలో కుంకీ ఏనుగులు చూపుతున్న మెలకువలు, ఇటీవల జరిగిన ఆపరేషన్ల తీరును అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు ప్రత్యేకంగా చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. క్రమబద్ధంగా కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ పవన్ కళ్యాణ్ కి సెల్యూట్ చేశాయి.

## 11 న మైనారిటీ సంక్షేమ,జాతీయ విద్యా దినోత్సవం



2లో

- భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల నిర్వహణపై మంత్రి ఫరూక్ సమీక్ష
- ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రధానం
- 26 జిల్లాల కేంద్రాల్లో మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహణ
- తుమ్మలపల్లి కళాక్షేత్రం లో రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

అమరావతి నవంబరు 9 (లక్ష్యం ప్రతినిధి) : భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవ0 మరియు జాతీయ విద్యా దినోత్సవంను ఈనెల 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నది. ఇందుకు సంబంధించిన నిర్వహణ ఏర్పాట్లు, కార్యాచరణ అమలుకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఆదివారం తాడేపల్లి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, వక్ఫ్ బోర్డు సిఈవో మహమ్మద్ అలీ, మైనారిటీ కమిషన్ కార్యదర్శి

## ఆర్థికాభివృద్ధిలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న
### భీమ్ భాయి ఆదివాసి మహిళా సహకార సంఘం

- ఇప్పపువ్వు లడ్డూల ఉత్పత్తితో వార్షికంగా రూ. 27 కోట్ల టర్నోవర్ సాధిస్తున్న ఆదివాసీ మహిళలు
- ఆదివాసీ మహిళలను అభినందించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబర్ 9 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** మహిళల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం చేయూతగా ఉంటున్నది. అందులో భాగంగా ఆదివాసీ గిరిజన మహిళల సంపూర్ణ ఆర్థిక చేకూర్పుకు ఉట్నూర్ ఐ టి డి ఎ నైపున్యాభివృద్ధి విభాగం ద్వారా కృషి చేస్తున్నది. ఆరోగ్యసంరక్షణలో ప్రకృతిసిద్ధంగా లభించే ఆహార పదార్థాలకు ప్రాధాన్యత పెరుగుతున్నది. అందులో ఆదివాసీ గిరిజనుల జీవన విధానంలో అత్యంత పోషక విలువలున్న ఇప్పపువ్వు కు చాలా విశిష్ఠత ఉంది. స్వయం సహాయక సంఘాలతో ఆదివాసీ గిరిజన మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించారు. వారికి ప్రకృతిసిద్ధంగా లభిస్తున్న ఇప్పపువ్వు తో లడ్డూల తయారిపై మహారాష్ట్ర లోని యవత్మాల్ జిల్లాకు 12 మందిని పంపి, శిక్షణ ఇప్పించారు. ఉట్నూర్ లో రూ 40



2లో

లక్షల వ్యయంతో నెలకొల్పిన ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ కు %ు=×జూ=% నుండి సబ్సిడీగా 60% ఇచ్చారు. 30% బ్యాంకు రుణం కాగా, మహిళల వాటాగా 10% భరించడం జరిగింది. ఇప్పపువ్వు లడ్డుల తయారిలో జాతీయ పోషకాహార సంస్థ (%చీ×చీ%) నిపుణులు నిర్దేశించిన ప్రమాణాలు ప్రకారం ఇప్పపువ్వు కు పల్లీలు, నువ్వులు,బెల్లం, కాజు, ఎండు ద్రాక్ష లను కలిపి,సన్ ఫ్లవర్ ఆయిల్ తో రుచి నాణ్యత, పోషక విలువలుండే లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ పదార్థాలను స్థానికంగా హోల్ సేల్ షాప్స్ నుండి తీసుకుంటున్నారు.

### మాగంటి గోపీనాథ్ మరణంపై
## మాకు అనుమానాలు ఉన్నాయి



2లో

**- గోపీనాథ్ తల్లి మహానందకుమారి సంచలన వ్యాఖ్యలు**
**- గోపినాథ్ తల్లి, గోపినాథ్ మొదటి భార్య, కొడుకు ప్రెస్ మీట్**

**హైదరాబాద్, నవంబర్ 9 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై ఆయన తల్లి మహానంద కుమారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గోపీనాథ్ మరణం మిస్టరీగా అనిపిస్తోందని, తమకు అనుమానాలున్నాయని అన్నారు. ఆయన ఎప్పుడు చనిపోయారన్నది తల్లిగా తనకే తెలీదన్నారు. 'జూన్ 6న చనిపోయారా.. 8న చనిపోయారా?' అన్నదీ సందేహంగానే ఉందన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాగంటి మొదటి భార్య మాలిని, ఆమె కుమారుడు తారక్‌తో కలిసి మహానంద కుమారి మీడియాతో మాట్లాడారు. " కేటీఆర్ వచ్చిన తర్వాత మరణవార్తను బయటకు చెప్పారు. గోపీనాథ్ 3 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై గొప్ప పేరు తెచ్చుకున్నారు. అలాంటి వ్యక్తి ఆస్పత్రిలో ఉంటే.. ఒక్క రోజు కూడా చూడటానికి టైమ్ ఇవ్వలేదు.

## భవన నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం





**- గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం భవన స్లాబ్ నిర్మాణం పనుల్లో కార్మికులతో కలిసి కాంక్రీట్, కంకర ఇసుక మోసిన మంత్రి**



**పాలకొల్లు, నవంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్రమదానం చేశారు. రూ 3 కోట్లతో జరుగుతున్న గౌడ, శెట్టిబలిజ కళ్యాణ మండప స్లాబ్ నిర్మాణ పనుల్లో కార్మికులతో కలిసి పనిచేశారు. పారపట్టి ఇసుక,కంకర ను గమేళాల్లో వేసుకుని నెత్తి మీద పెట్టుకొని మిల్లర్లో వేశారు. కాంక్రీట్ పనుల్లోనూ పాల్గొన్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా పనిచేశారు. కొద్దిసేపు కార్మికులతోనూ మమేకమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 1.50 కోట్లు మంజూరై మొదటి స్లాబు పనులు జరిగాయి అన్నారు.వైసిపి ప్రభుత్వం లో రూపాయి ఖర్చు, అర బస్తా సిమెంట్ పని నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళ్యాణ మండప నిర్మాణ పనులు మొదలుపెట్టి పూర్తిచేసే బాధ్యత నాదంటూ మాట ఇచ్చానని... నేడు మాట నిలుపుకునేలా కూటమి ప్రభుత్వం మూడు కోట్లు నిధులు మంజూరు చేయడంతో మళ్లీ పనులు మొదలయ్యాయన్నారు. బీసీ అంటేనే టిడిపి టిడిపి అంటేనే బీసీ అన్నారు. 4 దశాబ్దాల నుండి ఉన్న 34 శాతం బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్ ను 24 శాతం తగ్గించిన బీసీ ద్రోహి జగన్ అని పేర్కొన్నారు.జగన్ రిజర్వేషన్ తగ్గించడంతో 16 వేల పోస్టులు స్థానిక సంస్థలలో బీసీలు నష్టపోయారన్నారు.నాడు వైసిపి పాలనలో బీసీలను అడుగడుగునా దగా మోసం చేసిన జగన్ కు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండప కమిటీ నాయకులు మేకా కోటేశ్వరరావు, పీతాని వెంకట్, పెచ్చెట్టి బాబు, అప్పారి ఉమామహేశ్వరరావు, అంగర చిన్న, బొక్క గంగాధర్ రావు, ఏఎంసి చైర్మన్ కోడి విజయ భాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు ,గండేటి వెంకటేశ్వరరావు, చిట్టూరి ఏడుకొండలు, కుక్కలసత్యనారాయణ, గోపాలకృష్ణ, గుబ్బల ఏడుకొండలు, రాచమల్ల మీరయ్య, కౌరు సందీప్ కుమార్, కేతరాజు, నున్న బోయిన సత్యనారాయణ, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## వణికిస్తున్న చలి ..

**రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా తగ్గిన టెంపరేచర్లు..**
**10 జిల్లాల్లో 15 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు**
**పొడి పరిస్థితులకు తోడు చలి గాలులు**
**ఈసారి చలి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ నిపుణుల హెచ్చరిక**

2లో

హైదరాబాద్, నవంబర్ 9 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలో చలి గజగజ వణికిస్తున్నది. వానాకాలం ఇట్ల పూర్తయ్యిందో లేదో అట్ల చలి తీవ్రత పెరిగిపోయింది. సాయంత్రం 5 గంటల నుంచే చలి గాలులు వీస్తున్నాయి. ఉదయం 9 గంటల వరకూ చలి ప్రభావం ఉంటున్నది. నిజానికి ఈశాన్య రుతుపవనాలు ఈ నెల మధ్య వరకు ఉండాల్సి ఉన్నా, మొంథా తుఫాన్ ప్రభావంతో అవి త్వరగానే వెళ్లిపోయాయి. సెప్టెంబర్14న నైరుతి రుతుపవనాల తిరోగమనం మొదలవ్వగా, అక్టోబర్15 నాటికి పూర్తిగా నిష్క్రమించాయి. ఆ వెంటనే ఈశాన్య రుతుపవనాల కాలం మొదలుకాగా.. ఈ నెల మొదటి వారంలోనే అవి కూడా నిష్క్రమించాయి. అక్టోబర్27 నుంచి మూడ్రోజుల పాటు మొంథా తుఫాను ప్రభావం ఉండగా, 30 నాటికి అది బలహీనపడింది. ఆ తర్వాత రెండు మూడు రోజులు వర్షాలు పడినా, ఆ తర్వాత మాత్రం తగ్గిపోయాయి. తుఫాన్‌తో పాటే తేమ అంతా కూడా వెళ్లిపోవడంతో

## నోరెత్తితే నోటీస్
### పంపించడమే కూటమి పాలన

- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతుంటే అక్రమ కేసులు
- పాలన చేతకాక వైయస్సార్సీపీ మీద చంద్రబాబు ఏడుపు
- కూటమి ప్రభుత్వ తీరుపై శైలజానాథ్ ఆగ్రహం

**అనంతపురం, నవంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** నోరెత్తితో నోటీస్ పంపడం, ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నచ్చకపోతే పోలీసులతో కొట్టించడం.. పోలీసులను అడ్డం పెట్టుకుని కూటమి నాయకులు రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



2లో

### సెకండరీ ఆసుపత్రులకు
## 227 మంది స్పెషలిస్ట్ వైద్యులు

- 142 ఆసుపత్రుల్లో ఇన్ సర్వీసు పీజీ వైద్యుల పోస్టింగ్‌లు
- 35 మంది చొప్పున గైనకాలజిస్టులు.. జనరల్ మెడిసిన్ వైద్యులు

**అమరావతి, నవంబర్ 9 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ప్రభుత్వ వైద్య సేవల్ని అందించడంలో కీలక పాత్ర వహించే సెకండరీ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీర్చే విధంగా 227 మంది పీజీ పూర్తి చేసిన వైద్యులు విధుల్లో చేరనున్నారు. ఇన్‌సర్వీస్ అభ్యర్థులుగా 12 సబ్జక్టుల్లో పీజీ పూర్తి చేసిన 227 మందిని 142 సెకండరీ ఆసుపత్రుల్లో వైద్యారోగ్య శాఖ పోస్టు చేసింది.ఆసుపత్రులు, సబ్జెక్టుల వారీగా ఈ తాజా పోస్టింగ్ వివరాలను సెకండరీ హెల్త్ డైరెక్టర్



2లో

కెవియన్ చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు వివరించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు 155 మంది స్పెషలిస్టులు100 పీహెచ్ సిల్లో 155

### ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని

# సందర్శించిన పవన్ కళ్యాణ్



(మొదటిపేజీ తరువాయి)

అనంతరం అడవిలో లభ్యమయ్యే వివిధ రకాల కలపను ఏనుగుల సహాయంతో ఎలా బయటకు తీసుకువచ్చేది ఏనుగుల చేత ప్రదర్శింపజేశారు. మానవ, ఏనుగుల మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు మదపుటేనుగుల గుంపు, నివాసాలు, పంట పొలాల వైపు వస్తున్నప్పుడు వాటిని ఎలా నియంత్రించాలో ప్రత్యక్షంగా కుంకీ ఏనుగుల చేత చేయించిన ప్రదర్శన ఆకట్టుకుంది. మదపుటేనుగులు అదుపు తప్పినప్పుడు వాటికి ఓ ప్రత్యేకంగా మత్తు ఇచ్చి వాటి కోపాన్ని ఎలా అణిచి వేస్తారు అన్నది మావటీలు పవన్ కళ్యాణ్ కి చూపించారు. మత్తు ఇచ్చే ఇంజెక్షన్ గన్ ను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు చేసిన ప్రదర్శనలు ఉప ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏనుగులకు ఆయన స్వయంగా బెల్లం ఆహారం అందించారు.

అనంతరం గజరాజుల ఆశీర్వచనం తీసుకున్నారు.

ముసలమడుగు ఏనుగుల క్యాంపు ప్రారంభోత్సవం

అనంతరం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ముసలమడుగులో ఏర్పాటు చేసిన నూతన ఏనుగుల క్యాంపును ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలా ఫలకాన్ని ప్రారంభించారు. ఏనుగుల క్యాంపులో ఏర్పాటు చేయనున్న గజారామం నగర వనానికి పునాదిరాయి వేశారు. సౌర శక్తితో పని చేసే వేలాడే అటవీ ఏనుగుల నిరోధక కంచె నిర్మాణానికి పవన్ కళ్యాణ్ పునాది రాయి వేశారు.

మియావకీ తరహా ప్లాంటేషన్ కి శ్రీకారం

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు పెంచడం ద్వారా అడవిని పెంపొందించే మియావకీ తరహా ప్లాంటేషన్ కు, ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్ర వద్ద పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. 250 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్లాంటేషన్ ను ఏర్పాటు చేశారు. ఉసిరి మొక్కను నాటి పవన్ కళ్యాణ్ ఈ దట్టమైన అడవుల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీటరకు ఒక్కటి చొప్పున నాటిన మియావకీ ప్లాంటేషన్ ను స్వయంగా మొబైల్ లో వీడియో తీసుకున్నారు. మధ్యన పొదలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మావటీలకి ఉప ముఖ్యమంత్రివర్యులు రూ.50 వేలు బహుమానం

కర్ణాటక ప్రభుత్వం నుంచి కుంకీ ఏనుగులను స్వీకరించేటప్పుడు వీటిని జాగ్రత్తగా చూసుకుంటామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ విధంగానే పలమనేరు ఎలిఫెంట్ క్యాంపులో మావటీలు.. కుంకీల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్నారు. వారి పని తీరు మెచ్చుకుంటూ, పవన్ కళ్యాణ్ గారు తన సొంత డబ్బులు రూ.50 వేలు బహుమానంగా అందించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీ శాఖ సలహాదారు మల్లికా ర్జునరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, అనంతపురం, తిరుపతి ఫారెస్ట్ కన్జర్వేటర్లు శ్రీమతి యశోద బాయి, చిత్తూరు డీఎఫ్ఓ శ్రీ సుబ్బురాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### మాగంటి గోపీనాథ్ మరణంపై

# మాకు అనుమానాలు ఉన్నాయి

(మొదటిపేజీ తరువాయి)

ఒక్క అటెండర్‌ను కూడా పెట్టలేదు. గోపీనాథ్ జూన్ 8న చనిపోయారని చెప్పారు లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మొదటి భార్య, బిడ్డలు, నా పేరు కూడా లేదు. మొదటి భార్యతో విడాకులు కూడా కాలేదు. నేను గోపీనాథ్‌తో సునీత పెళ్లి చేయలేదు. ఫ్యామిలీ సర్టిఫికెట్‌లో మా పేరు లేదు. కేటీఆర్ వెంట పరుగెత్తి నాకు జరిగిన అన్యాయం గురించి చెప్పాలి అనుకుంటే ఆయన కూడా వినలేదు. ఇది డబ్బు సమస్య కాదు. మాకు గుర్తింపు లేదు. అందుకే మీడియా ముందుకొచ్చాం. తల్లిగా ఎంతో బాధపడుతున్నా. గోపినాథ్ తల్లిగా కేటీఆర్ తనను కనీసం కలవలేదు, సునీతకు టికెట్ ఇచ్చేటప్పుడు కేటీఆర్ మాకు కనీసం సమాచారం ఇవ్వలేదు. నాకు 93 ఏళ్ల వయసులో ఇలా బయటకు రావడం బాధగా ఉంది. మాకు ఏ పార్టీతో సంభందం లేదు. మాకు అన్యాయం జరిగింది.గోపీనాథ్ మొదటి భార్య, కుమారుడికి గుర్తింపు ఉండాలి కదా. మాలిని ఎంతో బాధపడుతోంది. ఎన్నో అవమానాలు పడింది. వద్దు అనుకుంటే మొదటి భార్యతో ఎప్పుడో విడాకులు తీసుకునేవాడు. అలా జరగలేదు అంటే.. సాఫ్ట్ కార్నర్ ఉన్నట్లే కదా. నలుగురిలో నిరూపించుకోవాలనే బయటకు వచ్చాం. నా పెద్ద కొడుకు కూడా టికెట్ కోసం ప్రయత్నించాడు. గోపీనాథ్ తల్లిగా నాకు అడగాల్సిన హక్కులేదా? లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మా పేర్లు లేవని ఆగస్టు 11 నుంచి తహసీల్దార్ కార్యాయానికి వెళ్లి వస్తున్నాం. ఈ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు" అని అన్నారు.మాకు గుర్తింపు లేదు: తారక్ ప్రద్యుమ్న"నా పాస్‌పోర్ట్, ఇతర పత్రాల్లో తండ్రిగా గోపీనాథ్ పేరే ఉంది. చట్ట పరంగా కూడా అన్ని సక్రమంగా ఉన్నాయి. ఎమ్మార్వో ఆఫీస్ లో కూడా సబ్మిట్ చేశాను. మా అమ్మతో చట్టపరంగా విడాకులు కాలేదు. తారక్ అంటే ఎవరో తెలియదన్న మాగంటి సునీత.. జూన్ 6న నాకు మొదటి సారి ఫోన్ చేశారు. ఎవరో తెలియకపోతే.. ఎందుకు ఫోన్ చేసినట్లు? గ్రాడ్యుయేషన్ డేకి రావాలని మా నాన్న అనుకున్నారు. కానీ, హఠాత్తుగా చనిపోయారు. సునీత నాకు ఫోన్ చేసి.. నువ్వు ఇండియా రావాల్సిన అవసరం లేదు. రెజ్యూమె పంపించు కేటీఆర్ అంకుల్ కంపెనీస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. మా పెద్దనాన్న మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారు. జూన్ 25న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అప్లై చేశారు. అప్పుడు అఫిడవిట్‌లో ఎవరి పేర్లు పెట్టారో నాకు తెలియదు. మా అమ్మ, నాన్నమ్మ, నా పేర్లను లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో పెట్టాలి" అని కోరారు.

### సెకండరీ ఆసుపత్రులకు

# 227 మంది స్పెషలిస్ట్ వైద్యులు

(మొదటిపేజీ తరువాయి)

మంది స్పెషలిస్ట్ వైద్యులు త్వరలో విధుల్లో చేరనున్నారు. 33 ఏరియా ఆసుపత్రుల్లో 60 మంది, 7 జిల్లా ఆసుపత్రుల్లో 10 మంది, 2 ఎంసిహెచ్ ఆసుపత్రుల్లో ఇద్దరు స్పెషలిష్ట్ వైద్యులకు కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ లిచ్చారు. మొత్తం 227 మందిలో 35 మంది చొప్పున గైనకాలజిస్టులు మరియు జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్‌లు, 30 మంది జనరల్ సర్జరీ వైద్యులు, 26 మంది మత్తు(అనస్థీషియా) వైద్యులు, 25 మంది పిల్లల వైద్య నిపుణులు(చైల్డ్ స్పెషలిష్ట్ లు) , 18 మంది ఎముకల(ఆర్థో) వైద్యులు, 17 మంది రేడియాలజిస్టులు, 15 మంది కంటి(%వఎవ%) వైద్య నిపుణులు, 9 మంది ఇన్‌ఎన్‌టి స్పెషలిస్టులు సెకండరీ ఆసుపత్రుల్లో సేవలందించనున్నారు.మంత్రి హర్షం...సెకండరీ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్‌ల కొరత తీర్చే దిశగా జరిగిన పోస్టింగ్‌ల పట్ల మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు. మొత్తం 243 సెకండరీ ఆసుపత్రులుండగా 142 ఆసుపత్రుల్లో 227 మంది స్పెషలిస్టులు నియమితులయ్యారు.అత్యధికంగా గూరూరు ఏరియా ఆసుపత్రికి నలుగురు స్పెషలిస్టుల్ని కేటాయించారు. వీరిలో పిల్లల వైద్యుడు, రేడియాలజిస్ట్, చర్మవ్యాధి నిపుణుడు, పాథాలజిస్ట్ ఉన్నారు. 7 సీహెచ్‌సీలు, 6 ఏరియా ఆసుపత్రుల్లో ముగ్గురు చొప్పున స్పెషలిస్టుల్ని నియమించారు. 31 సిహెచ్‌సిలకు ఇద్దరు చొప్పున మరో 13 ఏరియా ఆసుపత్రులకు ఇద్దరేసి, 3 జిల్లా ఆసుపత్రులకు ఇద్దరు చొప్పున స్పెషలిస్టులను నియమించడం జరిగింది. మరో 97 ఆసుపత్రులకు ఒక్కరేసి నిపుణులను కేటాయించారు.2022-23లో ఇన్ సర్వీసు డాక్టర్లుగా వివిధ పీజీ కోర్సుల్లో చేరిన మొత్తం 257 మంది పిహెచ్‌సి డాక్టర్లు తాజాగా పీజీ కోర్సుల్ని పూర్తి చేయగా వారిలో 227 మందిని సెకండరీ ఆసుపత్రుల్లో నియమించారు. తగు ఖాళీలు లేనందున మిగిలిన 30 మందిని డిఎంఇ ఆసుపత్రుల్లో ట్యూటర్లుగా నియమించబడ్డారు.

## 11 న మైనారిటీ సంక్షేమ,జాతీయ విద్యా దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)



ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల కేంద్రాలలో కూడా భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. భారత స్వాతంత్ర సమరయోధుడు, దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషితో దేశంలో అత్యున్నతమైన విద్యా వ్యవస్థ ఉన్నతికి పునాదులు పడ్డాయని అన్నారు. మహనీయుడు ఆజాద్ జయంతి పురస్కరించుకొని నిర్వహిస్తున్న మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ఉర్దూ భాషాభివృద్ధికి విశిష్ట కృషి చేసిన వారికి అవార్డులు, జీవిత సాఫల్య అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అవార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్ర%శీ% లో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# నోరెత్తితే నోటీస్

## పంపించడమే కూటమి పాలన

(మొదటిపేజీ తరువాయి)

అనంతపురం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే పూర్తిగా విఫలమైందని, ఈ ప్రభుత్వం ఐదేళ్లపాటు కొనసాగడం కష్టమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని స్పష్టం చేశారు. కానీ 15 ఏళ్లపాటు మేమే అధికారంలో ఉంటామని చెప్పుకునే చంద్రబాబు, పవన్.. పదే పదే ప్రజలను మోసం చేయడం సాధ్యంకాదనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సంపద ఆవిరైపోయిందని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని కాగ్ చెప్పిన మాటలనే ఏడాదిగా వైయస్సార్సీపీ చెబుతూ వస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నెలనెలా రూ. 10 వేల కోట్లు అప్పులు చేస్తున్నారని, ఆ డబ్బంతా ఏమైందో చెప్పాలని సాకె శైలజానాథ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగడం కష్టమేగొప్పగా ఉన్నామని, అద్భుతంగా పాలన చేస్తున్నామని చంద్రబాబు ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నా కూటమి ప్రభుత్వ లోపాలు, పాలనా వైఫల్యాలు నిత్యం బయటపడుతూనే ఉన్నాయి. వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌ని రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదు. ఏడాదిన్నర పాలన చూసిన తర్వాత ఈ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగడం కష్టమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారు. అందుకే మరో పదిహేనేళ్లు మేమే అధికారంలో ఉంటామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ప్రచారం చేసుకుని ఆత్మ సంతృప్తి పొందుతున్నారు. ప్రభుత్వంపై నున్న వ్యతిరేకత కప్పిపుచ్చుకునేందుకు కూటమి నాయకులు చేయని ప్రయత్నం, తొక్కని అడ్డదారులు లేవు. పోలీస్ వ్యవస్థను విచ్చలవిడిగా వాడుకుని ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేవారిని, అన్యాయాలను ప్రశ్నించే వారి మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారు.

కాదేదీ కేసుకు అనర్హం అన్నట్టుంది

కాదేదీ కేసులకు అనర్హం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కర్నూలు బస్సు ప్రమాదానికి వేళాపాలా లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపులు, వాటిలో ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్న నకిలీ మద్యమే కారణమై ఉండొచ్చన్న అనుమానం ప్రజల్లో ఉంది. దానిపై ప్రభుత్వం విచారణ జరిపి నిజానిజాలు నిగ్గుతేల్చాలని డిమాండ్ చేస్తే 27 మందిపై అక్రమ కేసులు పెట్టారు. ఇదే కేసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా వ్యవహారాలు చూసే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరికి కూడా నోటీసులిచ్చారు. నోరెత్తితే నోటీస్ పంపిస్తాం అన్నట్టుగా కూటమి పాలన సాగుతోంది. తండ్రి అంత్యక్రియలకు వచ్చిన ఎన్నారై భాస్కర్ రెడ్డిని పోలీసులే అత్యంత పాశవికంగా కొట్టడమే కాకుండా అతడిపైనా కేసులు పెట్టారు. నకిలీ మద్యం గురించి ప్రశ్నిస్తుంటే కొంతమంది పోలీసులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదు? నకిలీ మద్యం వ్యవహారంలో కీలక సూత్రధారులంతా టీడీపీ నాయకులేనని తేలిన తర్వాత కూడా ఇప్పటివరకు ఏ ఒక్కర్నీ అరెస్ట్ చేసిన పాపానపోలేదు. అద్దేపల్లి జనార్దన్ రావును మేనేజ్ చేసి ఆఫ్రికా నుంచి పిలిపించి జైలుకు పంపారు. ఆయన నుంచి తప్పుడు వాంగ్మూలం తీసుకుని మాజీ మంత్రి జోగి రమేశ్‌ను అరెస్ట్ చేశారు. ప్రభుత్వానికి ఏ కష్టం వచ్చినా, టీడీపీ నాయకులు ఏ కేసులో ఇరుక్కున్నా దాన్ని డైవర్ట్ చేయడానికి వైయస్సార్సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు బనాయించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ సీబీఐ విచారణకి డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? నకిలీ మద్యం తయారీలో తన పాత్ర లేదని కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేసినా, సీబీఐ విచారణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించినా మరుసటి రోజునే జోగి రమేశ్‌ను అరెస్ట్ చేశారంటే నిజాలు బయటకు రావడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదని అర్థమైపోయింది. సీబీఐ విచారణలో నిజాలు బయటకొస్తే తెలుగుదేశం నాయకులు జైలుకెళ్లాల్సి ఉంటుందని, తీగలాగితే పెద్ద తలకాయల గుట్టు బయటకొస్తుందని భయపడిపోతున్నారు. అందుకే చంద్రబాబు తన ఆదేశాల ప్రకారం నడిచే సిట్ పేరుతో కేసును నీరుగార్చేస్తున్నాడు.

గాడితప్పిన శాంతిభద్రతలు

మొంథా తుపాన్‌తో పంటలు తీవ్రంగా నష్టపోయి రైతులు అల్లాడుతుంటే చంద్రబాబు లండన్ వెళ్లిపోయాడు. మంత్రి నారా లోకేశ్ క్రికెట్ చూడటానికి ముంబై వెళ్లిపోయాడు. దీనిపైనా ప్రశ్నించకూడదు. సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెడుతుంటే కోర్టులు పోలీసులకు మొట్టికాయలు వేస్తుండటంతో చివరికి పోలీసులు దిగజారిపోయి గంజాయి కేసులు పెడుతున్నారు. బాధితులకు అండగా నిలబడాల్సిన పోలీసులే బాధితులను వేధింపులకు గురిచేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి.

మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదు. దోపిడీలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎక్కువైపోయాయి. కానీ నేరస్తులకు శిక్షలు పడటం లేదు. ఏడుగుర్రాలపల్లెలో 14 ఏళ్ల బాలికపై ఏడాదిపాటు 16 మంది అత్యాచారం చేస్తే చర్యలుండవు. బాధితుల తరపున ప్రశ్నిస్తే వైయస్సార్సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు మాత్రం పెడుతున్నారు.

# ఆర్థికాభివృద్ధిలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న

## భీమ్ భాయి ఆదివాసి మహిళా సహకార సంఘం













(మొదటిపేజీ తరువాయి)

ప్రతి సంవత్సరం మార్చి నెలలో లభించే ఇప్పపువ్వు ను ఉమ్మడి ఆదిలాబాద్ ముఖ్యంగా కుమరం భీం- ఆసిఫాబాద్ జిల్లా నుండి ఆదివాసీ గిరిజనుల నుండి దాదాపు 150 క్వింటాళ్ళును సేకరించి, ఐ టి డి ఎ గోడౌన్ లో నిల్వ చేస్తున్నారు. దాదాపు వంద కుటుంబాలు ఇప్పపువ్వు సేకరణ ద్వారా లబ్ధిపొందుతున్నాయి.గిరిజన పోషణ మిత్ర పథకం కింద పోషక విలువలున్న ఇప్పపువ్వు లడ్డులను ఉట్నూర్ ఐ టి డి ఎ పరిధిలోని 77 ఆశ్రమ పాఠశాలలకు ప్రతి నెలా 2,300 కిలోలను సరఫరా చేస్తున్నారు. %ూజూవఅ% మార్కెట్ లో ప్రతి నెలా 900 కిలోల లడ్డూలు విక్రయిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలకు కిలో రూ. 320/- చొప్పున, ఓపెన్ మార్కెట్ లో కిలో రూ 360/- చొప్పున విక్రయిస్తున్నారు. హైదరాబాద్ శిల్పరామం లోని ఇందిరా మహిళా శక్తి కేంద్రం లో ఒకటి, బాలాపూర్ లో ఒక ఇప్పపువ్వు లడ్డు విక్రయ కేంద్రం ఏర్పాటుచేశారు. శిల్పారామం లో వారానికి 15 కిలోలు, బాలాపూర్ లో వారానికి 25 కిలోల ఇప్పపువ్వు లడ్డులు విక్రయం అవుతున్నాయి. ఆదివాసీ గిరిజనులే ఇక్కడ ఇప్పపువ్వు లడ్డులు అమ్ముతున్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్ సందర్భంగా ఐ టి డి ఎ ప్రాంగణంలో ఒక స్టాల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పపువ్వు లడ్డూలు తయారీ,విక్రయం ద్వారా వార్షికంగా రూ. 1 కోటి 27 లక్షలు టర్నో వర్ సాధించినట్లు భీం భాయి ఆదివాసీ మహిళా సహకార సంఘం నిర్వాహకురాలు భగూ భాయి తెలిపారు. తద్వారా తమ సంఘం కు ప్రతి నెలా రూ 3 లక్షలు లబ్ది చేకూరుతున్నట్లు ఆమె తెలిపారు. ఉట్నూర్ లో పర్యటించిన సందర్భంగా ఆదివాసీ మహిళల సాధికారతను తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి %డ% మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క), ఆదివాసీ మహిళలను అభిందించారు. మహిళల కృషిని, ఆర్థిక స్వావలంబన గురించి మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్థావించారు. గిరిజన ప్రాంతంలోని సహజ వనరుల ఆధారిత జీవనోపాధి పెంపుదలకు, ఐ టి డి ఎ చేపట్టిన ఆదివాసీ మహిళా సాధికారతకు ఇదొక ప్రతీకగా ఎదుగుతున్నది.

# వణికిస్తున్న చలి ..

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోవైపు చలి గాలులు పెరిగాయి. దీంతో గత రెండు రోజులుగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. పైనున్న ఆదిలాబాద్ నుంచి కిందున్న జోగులాంబ గద్వాల జిల్లా వరకూ చలి సాధారణం కన్నా ఎక్కువగా ఉంటున్నది. మరో 15 రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఈ ఏడాది గత ఏడేండ్లలో ఎన్నడూ లేనంతగా చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.బి

అన్ని జిల్లాల్లోనూ ప్రభావం

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ చలి ప్రభావం అధికమైంది. శుక్రవారం అన్ని జిల్లాల్లోనూ 20 డిగ్రీల లోపే రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 10 జిల్లాల్లో 15 డిగ్రీలలోపే కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. అత్యల్పంగా ఆదిలాబాద్జిల్లా బేల, రంగారెడ్డిలోని షాబాద్, కామారెడ్డిలోని మాచాపూర్, మెదక్‌లోని మిన్పూరులో14.7 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్జిల్లా లింగాపూర్‌లో 14.8, సంగారెడ్డిలోని సత్వార్‌లో 14.8, జగిత్యాలలో 14.8, నిజామాబాద్‌లోని జకోరాలో 14.8, సిరిసిల్లలోని గంభీరావుపేటలో 14.8, వికారాబాద్‌లోని నవాబ్‌పేటలో 14.8, సిద్దిపేటలోని పోతారెడ్డిపేటలో 15, నిర్మల్‌లోని కుంటాలలో 15.1, నారాయణపేటలోని గుండమాల్‌లో 15.2, మహబూబ్‌నగర్‌లోని బాలానగర్‌లో 15.6, మేడ్చల్‌లో 15.6, నాగర్కర్నూల్‌లోని వెల్దండలో 15.7, నల్గొండలోని సింగరాజపల్లిలో 16.6, జనగామలోని బచ్చన్నపేటలో 16.9 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక వనపర్తి జిల్లా పెద్దమందాడిలో 17, కరీంనగర్‌లోని వెదురుగట్టులో 17, యాదాద్రిలోని జలాల్‌పూర్‌లో 17.1, గద్వాలలోని మల్లాపూర్‌లో 17.2, పెద్దపల్లిలోని జూలపల్లిలో 17.3, మంచిర్యాలలోని తాండూరులో 17.3, వరంగల్‌లోని సంగెంలో 17.9 డిగ్రీల చొప్పున రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

హైదరాబాద్‌లోనూ గజగజ..

హైదరాబాద్‌లోనూ చలి గజగజ వణికిస్తున్నది. ఉదయం 9 గంటల వరకు పొగమంచు ప్రభావం ఉంటున్నది. సిటీ పరిధిలోని శంకర్‌పల్లిలో అత్యల్పంగా 14.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మొయినాబాద్‌లో 15, రాజేంద్రనగర్‌లో 15.3, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్వద్ద 15.3, బీహెచ్ఈఎల్‌లో 15.5, మల్కాజిగిరిలో 15.7, కుత్బుల్లాపూర్‌లో 15.7, గచ్చిబౌలిలో 15.9, మారేడుపల్లిలో 16 చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## అయ్యప్పస్వామి దేవస్థానంలో మాలదారులకు సద్ది.

### విశిష్ట అతిథులుగా మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు దంపతులు.



**చిలకలూరిపేట నవంబర్ 9 లక్ష్యం న్యూస్** :అయ్యప్పస్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాలదారుల కోసం సద్ది కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సద్ది విందును మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, స్వయంగా మాలదారులకు సద్ది వడ్డించారు.కమిషనర్ శ్రీహరిబాబు దంపతులను దేవస్థానం కమిటీ తరపున అధ్యక్షుడు వెల్లంపల్లి రవి శంకర్ ఘనంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అయ్యప్పస్వామి మాలదారుల కోసం సద్ది కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.కార్యక్రమానికి ముందు దేవస్థానంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలో మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో రోడ్లు, లైట్లు, మంచినీటి వసతి కల్పించండి

- ఎన్టీఆర్ ఆశయాలను మంట గలిపిన చంద్రబాబు నాయుడు
- తెలుగు భాషను నిర్వీర్యం చేస్తూ సచివాలయాల పేర్లను విజన్ యూనిట్లుగా ఇంగ్లీష్ భాష లోకి మార్చిన చంద్రబాబు నాయుడు
- పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి







నరసరావుపేట నవంబర్ 09 (లక్ష్యం న్యూస్)::
పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఉప్పలపాడు రోడ్ లోని జగనన్న కాలనీ లో పర్యటించి అక్కడి ప్రజలతో మమేకమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఉప్పలపాడు రోడ్డులోని జగనన్న కాలనీలో పేదల ఇళ్ల నిర్మాణం కొరకు 110 ఎకరాల స్థలాన్ని సేకరించి 5001 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని,1000 ఇళ్ళు నిర్మాణం పూర్తయ్యాయని,మిగతా ఇళ్ళు నిర్మాణ దశలో ఉన్నాయని ,సుమారు 600 కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నారని, ప్రభుత్వం మారిన తర్వాత ఈ 18 నెలల కాలంలో కాలనీలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఎక్కడ చూసినా గుంతల మయంగా ఉందని, బైక్లు ,స్కూటీలు లాంటి చిన్న వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేదని రాత్రి పూట వాహనాల మీద వెళ్లే పరిస్థితి లేదని కరెంట్ పోల్స్ కు కనీసం లైట్లు లేవు చుట్టూ పొలాలు ఉండటంవల్ల పాములు విపరీతంగా వస్తున్నాయని, కనీసం కాలనీలో మంచినీళ్ళ సౌకర్యం లేదని ,జగనన్న కాలనీ ప్రజలు మినరల్ వాటర్ కొనుక్కుని తాగాల్సిన పరిస్థితి అని, కనీసం మున్సిపల్ ట్యాంకర్లతో అయినా ఇక్కడి ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జగనన్న కాలనీ నుంచి కనీసం మెయిన్ రోడ్డు వరకు వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, వర్షాలు పడ్డప్పుడు కనీసం మెయిన్ రోడ్డు మీదకు వచ్చి మంచినీళ్లు కూడా తెచ్చుకునే పరిస్థితి కూడా ప్రజలకు లేదని, జగనన్న కాలనీలో 33/11 కేవీ సామర్థ్యంతో సబ్స్టేషన్ నిర్మించి కాలనీకి కరెంటు సరఫరా చేయడం జరిగిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కనీసం పోల్స్ కు లైట్లు కూడా మార్చలేని దుస్థితిలో ఉందని, సబ్ స్టేషన్ మేము నిర్మించి, ప్రారంభించి ఉద్యోగాలు కల్పిస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అరవింద బాబు మేము పెట్టిన ఉద్యోగస్తుల్ని తొలగించి అతని అనుచరులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నాడని,స్థానిక శాసనసభ్యుడు అరవిందబాబు ఇక్కడికి వచ్చి దసరాకు రోడ్డు ప్రారంభిస్తామని చెప్పారని, దసరా పోయింది , దీపావళి కూడా పోయింది ఇంతవరకు రోడ్డు ప్రారంభించిన పరిస్థితి లేదని, జగనన్న కాలనీ బోర్డు తీసేసి జీవో మార్చి ఎన్టీఆర్ కాలనీ అని పేరు పెట్టుకున్నారని, పేరు పెట్టుకుంటే అభ్యంతరం లేదని కనీసం పేరు పెట్టుకున్నందుకైనా రోడ్లు, లైట్లు వేయమని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలనీలు బ్రహ్మాండంగా ఉంటే ఎన్టీఆర్ కాలనీ అని పిలుస్తారు, అని బాగా లేకపోతే జగనన్న కాలనీ అని పిలుస్తారా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేపర్లలో జగనన్న కాలనీ అని ఎందుకు పిలుస్తున్నారు జీవో మార్చి ఎన్టీఆర్ కాలనీ పేరు పెట్టుకున్నారు, కాలనీలో లైట్లు కూడా లేని పరిస్థితి ఉండటం వల్ల దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయి అని ,కనీసం ఒక పోలీస్ అవుట్ పోస్టు నైనా ఇక్కడ ఏర్పాటు చేయాలని, ఈ కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు అయిందని, ఇప్పటివరకు ఒక్క పెన్షన్ కూడా ఇచ్చిన పాపాన పోలేదని ,ఒక రోడ్డు వేసిన పాపాన పోలేదని , చంద్రబాబు నాయుడు మాత్రం పబ్లిసిటీ కోసం 100 కోట్లు ఖర్చుపెట్టి హెలికాప్టర్ లో వచ్చి ఒకటో తారీఖున పాత పెన్షన్లను ఇవ్వడానికి 100 కోట్లు ఖర్చు పెడతాడని ,కొత్తగా ఒక పెన్షన్ కూడా ఇచ్చిన పాపాన పోలేదని ,లక్షల కోట్లు అప్పు చేస్తున్నారు ఈ డబ్బంతా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అవిశాయపాలెం టు కోటప్పకొండ రోడ్డు పవన్ కళ్యాణ్ సాంక్షన్ చేసి సంవత్సర కాలమైందని, ఈ రోడ్డు కొరకు 4.50 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని ఇంతవరకు ఈ రోడ్డు నిర్మాణం ప్రారంభించలేదని, కోటప్పకొండ ఆదాయం ప్రతి సంవత్సరం రెండు కోట్ల రూపాయలు వస్తుందని, గత సంవత్సరం నుంచి ఈ ప్రభుత్వం కోటప్పకొండ పైన పది బాత్రూంలు కట్టడం తప్ప ఇంతవరకు ఏమి చేయలేదని, తిరిగి మళ్ళీ శివరాత్రి రాబోతుందని ,ఇంతవరకు శివరాత్రి పనులు మొదలు పెట్టలేదని, కోటప్పకొండ డబ్బంతా ఏం చేస్తున్నారనీ దేవాలయానికి సంబంధించి 25 సంవత్సరాలుగా ఫిక్స్ బాండ్లు ఉన్నాయని గత 15 ,20 సంవత్సరాల నుంచి ఆ బాండ్లను ఎప్పుడు తీయడం జరగలేదని ,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ బాండ్లు తీసి కోటప్పకొండ ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే దుస్థితి నెలకొందని, కోటప్పకొండ పైన ప్రైవేటు వ్యక్తులు రాజ్యమేలుతున్నారని, కొండపైన కొబ్బరికాయ 50 రూపాయలు ,వాటర్ బాటిల్ 30 రూపాయలకు అమ్ముతున్నారని ఈరోజు మీ ఎల్లో మీడియా పత్రికలోనే వార్తలు రాశారని, అయినా ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ,వచ్చిన నిధులను ఖర్చుపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అరవింద్ బాబుకు ఎన్నిసార్లు చెప్పినా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లే ఉన్నదని, గత వైసిపి ప్రభుత్వం పదివేల సచివాలయాలు పెడితే కూటమి ప్రభుత్వం మటుకు 70 వేల బెల్ట్ షాపులను పెట్టారని , గత ప్రభుత్వ హయాంలో సచివాలయాల కు పెట్టిన పేర్లు మార్చి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు విజన్ యూనిట్ లని పెడుతున్నాడని, ఈ ఆంగ్ల భాషలోని పేరు ఎవరికి అర్థం కావట్లేదని , తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలుగువారి కోసం అని ప్రచారం చేసుకుంటారని ,కానీ చంద్రబాబు నాయుడు తెలుగు భాషను నిర్వీర్యం చేసి తెలుగు పేర్లను ఇంగ్లీష్ భాషలో మారుస్తున్నాడని , ఎన్టీఆర్ ఆశయాలను మంటగలిపే కార్యక్రమం చేస్తున్నాడని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కూటమి ప్రభుత్వానికి పబ్లిసిటీ పీకని మ్యాటర్ వీకని , సూపర్ సిక్స్ పథకాల అమలులో అట్టర్ ఫ్లాప్ అయిందని, ఈ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీ సంస్థకు 600 కోట్లు బకాయి పడ్డదని, ఆర్టీసీ సంస్థలో డీజిల్ కొనడానికి కూడా డబ్బులు లేని దుస్థితి నెలకొందని, ఒక కొత్త బస్సు కూడా కొనుగోలు చేయకుండా ఉచిత బస్సు పథకం అమలు చేయడం వల్ల టికెట్ కొని ప్రయాణించే ప్రయాణికులకు సీట్లు దొరక్క నానా అవస్థలు పడుతున్నారని, ఈ ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదని, కేవలం చంద్రబాబు నాయుడు ఆయన కొడుకు చార్టెడ్ ఫ్లైట్లో తిరుగుతూ కాలక్షేపం చేస్తున్నారని ,ప్రజలు ఈ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ స్పందించి జగనన్న కాలనీ సందర్శించి ఇక్కడ ప్రజల్ని అడిగి సమస్యలు తెలుసుకుని తక్షణమే రోడ్లు ,లైట్లు మరియు మంచినీటి వసతిని ఈ కాలనీకి కల్పించాలని కలెక్టర్ కి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు విజన్ సమర్థతవల్లే ఏపీలో పారిశ్రామికవిప్లవం,ప్రజలకుఅభివృద్ధిఫలలు మాజీమంత్రి ప్రత్తిపాటి

- ప్రభుత్వ రాయితీలు.. ప్రోత్సాహకాలతో పాటు, గతంలో పరిశ్రమల్ని తరిమేసిన రాజకీయ భూతం మరలా రాదన్న ముఖ్యమంత్రి భరోసా పారిశ్రామికవేత్తల్ని ధైర్యంగా రాష్ట్రం వైపు ముందడుగు వేయిస్తోంది : ప్రత్తిపాటి
-410 ఒప్పందాలు.. రూ.9.8 లక్షల పెట్టుబడులతో విశాఖ భాగస్వామ్య సదస్సు సాక్షిగా నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించనుంది. : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 9 లక్ష్యం న్యూస్**



ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయంగా ప్రపంచాన్ని చుట్టేస్తున్నారు. ఆయా దేశాల్లోని అవకాశాలు. వనరుల సద్వినియోగంతో ఏపీని ప్రపంచంలో మేటిగా నిలపడానికి విశేష కృషి చేస్తున్నారు. పాలకులు సమర్థులైతే ప్రజల ముంగిటకే అభివృద్ధి ఫలాలు చేరతాయనడానికి ప్రత్యక్ష నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు ఆయన విజన్..సమర్థత.. నాయకత్వ పటిమకు ఐటీ, విద్యాశాఖలమంత్రి నారా లోకేశ్ పట్టుదల, పనితీరు తోడై రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి బీజం వేశాయనే చెప్పాలి. పెట్టుబడుల సాధనే ధ్యేయంగా ప్రపంచాన్ని చుట్టేస్తున్న వారి ధృడ సంకల్పం.. ఏపీని దేశానికే తలమానికంగా అన్నిరంగాల్లో మేటిగా నిలుపుతోంది.
సుదీర్ఘ సముద్రతీరం.. మానవనైపుణ్యాలు.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పాలసీ.. కూటమిప్రభుత్వ సత్వర స్పందన పారిశ్రామికవేత్తల ఆకర్షణకు విశేష కృషి చేస్తున్నాయి.తెలంగాణ సంస్థ ప్రీమియర్ ఎనర్జీ రూ.6వేల కోట్లు... కుప్పం కేంద్రంగా రూ.2,203 కోట్ల పెట్టుబడులు ఆకర్షణ...రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలక అధ్యాయంగా మారనుంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు.. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రారంభంతో ఏపీ వినూత్న ఆవిష్కరణల కేంద్రంగా నిలవనుందిముఖ్యమంత్రి భరోసా.. ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలే పారిశ్రామికవేత్తల్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయిసుస్థిర ఆర్థికాభివృద్ధి, మేలైన ఉపాధికల్పనకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం పారిశ్రామిక, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తోంది. 14, 15 తేదీల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న విశాఖ భాగస్వామ్య సదస్సు ప్రపంచ పారిశ్రామిక రంగాన్ని ఏపీవైపు చూసేలా చేయనుంది. 410 ఒప్పందాలు.. రూ.9.8 లక్షల పెట్టుబడులతో సదస్సు సాక్షిగా నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించనుంది. ప్రభుత్వంతో ఇప్పటికే జరిగిన పలు ఒప్పందాలకు తోడు..సదస్సులో మరిన్ని కార్యరూపం దాల్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ముఖ్యమంత్రి ప్రకటించిన బంపర్ ఆఫర్లు ఇందుకు ఎంతో మేలు చేస్తున్నాయి. పారిశ్రామిక రాయితీలతో పాటు, వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులకు అధిక ప్రోత్సాహకాలు గతంలో రాష్ట్రాన్ని పట్టి పీడించి, పరిశ్రమల్ని తరిమేసిన రాజకీయ భూతం మరలా రాదన్న సీఎం భరోసా ప్రపంచ టెక్ దిగ్గజాలు, పారిశ్రామకవేత్తల్ని ఏపీవైపు అడుగులు వేయిస్తున్నాయి. అసమర్థులు గనుకే చేపలు, మాంసం, కూరగాయల దుకాణాల్నే పరిశ్రమలుగా ప్రచారం చేసుకున్నారుపెట్టుబడులు సాధించలేని అసమర్థులు గనుకే గత పాలకులు చేపలు, మాంసం, కూరగాయల దుకాణాల్నే గొప్ప పరిశ్రమలుగా ప్రచారం చేసుకున్నారు. ప్రతిష్టాత్మక దావోస్ సదస్సులో ఫేక్ ఒప్పందాలు, కోడి..గుడ్డు కథలతో రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేశారు. గంజాయి తదితర మాదకద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేరాఫ్ గా మార్చి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు ప్రతిష్టల్ని బజారుకీడ్చారు. ప్రజలకు తలవంపులు మిగిల్చి... మేధాసంపత్తికి మారుపేరైన రాష్ట్ర యువత బంగారు భవిష్యత్ ను నిర్వీర్యం చేశారు.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నగరంలోని ఫ్లై ఓవర్స్ బ్రిడ్జిల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయండి




గుంటూరు నవంబర్ 9 (లక్ష్యం న్యూస్) .నగరంలోని మిర్చి యార్డ్ ,శంకర్ విలాస్, పాత గుంటూరు లలో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు .ఆదివారం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ,కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి మిర్చి యార్డు వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి ఎన్టీఆర్ విగ్రహం ,అడ్డు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. శంకర్ విలాస్ సెంటర్లో పిల్లర్స్ను నిర్మాణ పనులను పరిశీలించారు .ఈ సందర్భంగా మీడియాతోపెమ్మసాని మాట్లాడారు. డిసెంబర్ 15 కల్లా ఏడు పిల్లర్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు .అలాగే శంకర్ విలాస వైపు షాపుల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. షాపు నిర్మాణదారులకు నష్టపరిహారం నిబంధనల మేరకే అందిస్తామన్నారు. ప్రత్యామ్నాయ షాపుల ఆవశ్యకతను ,నగర మేయరు కమిషనర్ చర్చించి వ్యాపారుల ఇష్టాప్రకారం కేటాయిస్తారన్నారు. అలాగే పాత గుంటూరు రోడ్డు బ్రిడ్జిని మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు .మూడు వంతుల వద్దట్రాఫిక్ రద్దీ నియంత్రించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో బ్రిడ్జిల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసేలా కృషి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

# ఘనంగా 'భాష్యం' హనుమంతరావు జన్మదిన వేడుకలు



**.గుంటూరు నవంబర్ 9 (లక్ష్యం న్యూస్)**

.భాష్యం విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ భాష్యం హనుమంతరావు జన్మదిన వేడుకలు, చంద్రమౌళి నగర్ లోని భాష్యం మెయిన్ బ్రాంచ్ లో ఆదివారం ఘనంగా జరిగాయి .భాష్యం అధినేత రామకృష్ణ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా భాష్యం అధినేత రామకృష్ణ తో పాటు పలువురు నాయకులు మాట్లాడారు. భాష్యం విద్యాసంస్థను మరింత పురోభివృద్ధికి ,అగ్రగామిగా తీసుకెళ్లేందుకు హనుమంతరావు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు భాష్యం ,బీజం వేసేలా ఆయన కృషి సాగిస్తున్నారని కొనియాడారు. ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ,మరిన్ని ఉన్నత పదవులతో ,నిండు నూరేళ్లు హనుమంతరావు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రగతిశీల విద్యను, సాంకేతిక విద్యను మేళవించి భాష్యం విద్యాసంస్థకు విశిష్ట గుర్తింపు తీసుకురావడంలో ఆయన మరింత ముందుకు సాగాలని కాంక్షించారు.

# ప్రమాణ పూర్తిగా ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం



- గత కేసుల నేపథ్యంలో సమశ్యాత్మక వివాదాల్లో చర్యల లో పాల్గొన్న వ్యక్తులు

**నవంబర్ 9 లక్ష్యం న్యూస్**

నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఈరోజు పోలీసు వారు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్ మరియు మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వై వి వి ఎల్ నాయుడు , పి ఎస్ ఐ కె.సూర్య వంశీ , ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం...
## ఎంపీ కేశినేని శివనాథ్



**నవంబర్ 9 లక్ష్యం న్యూస్** :మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు., ఎంపీ కేశినేని శివనాథ్ఇళయరాజాకు సన్మానం, కొండపల్లి బొమ్మ బహూకరణ నగరప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ: సినీ సంగీత సామ్రాజ్యానికి రారాజు ఇళయ రాజా విజయవాడలో కాన్సర్ట్ నిర్వహించినందుకు నగర ప్రజల తరుపున విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బందర్ రోడ్డులోని జీఆర్టీ గ్రాండ్ హోటల్లో ఆదివారం మ్యూజిక్ మాస్ట్రో, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజాను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇళయరాజాకు పుష్పగుచ్ఛం అందజేయటంతో పాటు , శాలువా కప్పి సన్మానించి కొండపల్లి బొమ్మ బహుకరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. “ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం. ఆయన సంగీతం భావోద్వేగాల భాష. సంగీతం అంటే ఇళయరాజా మెలోడీ అంటే రాజా భావం అంటే ఆయన సృష్టి. 'ఇళయరాజా' అనే పేరు వినగానే మనసు మోగే స్వరాల ప్రేరణ గాథ మన ముందుకొస్తుంది,” అని పేర్కొన్నారు.భారతీయ సంగీత చరిత్రలో అజరామరమైన స్వరకర్తగా ఇళయరాజా గుర్తింపు పొందారని ఎంపీ శివనాథ్ తెలిపారు. “ఇళయరాజా” గీతాలు తరతరాల మనసుల్లో మెలోడీ మంత్రాలుగా నిలిచిపోయాయి. ఆయన సృష్టి విశ్వవ్యాప్తమైందని, భారతీయ సంగీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన లెజెండరీ కంపోజర్ ఇళయరాజాకి సంగీత ప్రపంచం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది,” అని అన్నారు.వెయ్యికి పైగా సినిమాలకు సంగీతం సమకూర్చిన సంగీత మాంత్రికుడు ఇళయరాజా ప్రతిభకు ప్రపంచం సాక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. ఇళయరాజా వ్యక్తిత్వం, ఆయన సంగీతం రెండూ భారతీయ సంస్కృతికి సజీవ చిహ్నాలు, అని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు చేయండి!, ప్రమాదాలను నివారించండి!
## సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్.



**చిలకలూరిపేట నవంబర్ 9 లక్ష్యం న్యూస్**

పట్టణంలో పాత నేషనల్ హైవే తో సహా, వివిధ రోడ్లలో గుంతల ఏర్పడ్డాయని తద్వారా వాహన చోదకులు ప్రమాదాలకు గురి అవుతున్నారని తక్షణమే వాటన్నిటికీ మరమ్మత్తులు చేయాలని సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్ కోరారు.తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ నాలుగు అడుగుల గుంతకు మరమ్మత్తులు చేయని కారణంగా తెలంగాణ రాష్ట్రం, చేవెళ్లలో కంకర టిప్పర్, ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ జరిగి 19 మంది నిండు ప్రాణాలు కోల్పోయిన సంగతి మరువరాదన్నారు. కాబట్టి పట్టణంలో పలు ప్రాంతాలలో ఏర్పడిన గుంతలను త్వరితగతిన మరవత్తుల నిర్వహించి ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. ఇద్దరు ప్రాణాలను బలిగొన్న, వాడరేవు బి నకరికల్లు హైవే పసుమర్రు, ఇంజనంపాడు ప్రాంతం కూడలి వద్ద డిజైన్ లోపాన్ని వెంటనే సరి చేయాలని, అండర్ పాసెజ్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు దహనం దుర్ఘటనలో 19 మంది అసువులు బాసిన సంఘటన హెచ్చరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి డ్రంక్ అండ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ కట్టడి చేయాలని అన్నారు. కొందరు ఆకతాయిలు నేషనల్ హైవే పై అర్ధరాత్రి వేళల్లో రైడింగ్ పోటీలు నిర్వహిస్తున్న సంఘటనలు జరుగుతున్నాయంటే, వారి బరితెగింపు ఏ స్థాయిలో ఉందో ఆలోచించాలని అన్నారు. వాహనాల నెంబర్ ప్లేట్ల స్థానంలో నెంబర్ లేకుండా రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న వారిపై ఏ రకంగా బాధితులు కంప్లైంట్ ఇవ్వగలుగుతారు?, బాధితులకు ఎలా న్యాయం చేస్తారనే విషయాన్ని అధికారులే సమాధానం చెప్పాలని అన్నారు..

# పేకాటరాయుళ్లపై పంజా విసిరిన ఎస్ ఐ టి శివరామకృష్ణ

**యద్లపాడు నవంబర్ 9 లక్ష్యం న్యూస్**



మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కోతముక్క జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందగా పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి,నలుగురువ్యక్తులను అరెస్టు చేశారు. వారివద్ద నుండి రూ.2,050/- నగదును స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ టి.శివరామకృష్ణ మాట్లాడుతూ, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో ఎవరూ పాల్గొనరాదని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల సమాజంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని, పౌరులు ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలసహకారంతోనే ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట విధించవచ్చని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

# రైతుల సంక్షేమం, అభివృద్ధే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**నవంబర్ 9 లక్ష్యం న్యూస్**

గొల్లపూడి ఏ.ఎం.సీలో రూ.1.50 కోట్లతో అంతర్గత రోడ్ల పనులకు శంకుస్థాపన ధాన్యం కొనుగోళ్ళ కేంద్రం ప్రారంభం రైతులు విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యేలు బొండా ఉమా, వసంత కృష్ణప్రసాద్.గొల్లపూడి రైతుల సంక్షేమం, అభివృద్ధే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.50 కోట్లతో అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం శంకుస్థాపన చేశారు. అలాగే గొల్లపూడి మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులు విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. గొల్లపూడి యార్డ్ లో పలు అభివృద్ధి కార్యక్రమలు చేపట్టేందుకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు లకు యార్డ్ చైర్మన్ నర్రా వాసు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 2014-19 లో వ్యవసాయం మార్కెట్ యార్డ్ లు ఎంతో క్రియాశీలమైన పాత్ర పోషించాయన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ యార్డులు నిర్వీర్యం చేయటంతో పాటు, వీటికి ఎలాంటి అధికారులు లేకుండా చేసి మార్కెట్ యార్డ్ పరిస్థితులను దారుణంగా తయారు చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమిటీలను ఏర్పాటు చేసి, యార్డ్ ల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. గొల్లపూడి మార్కెట్ యార్డ్ కి వివిధ పనుల నిమిత్తం సుమారు పదికోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని, అందులో భాగంగా కోటి యాభైలక్షల రూపాయాలతో యార్డ్ లో పెండింగ్ లో వున్న అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన మార్కెట్ యార్డ్ గా గుర్తింపు పొందిన గొల్లపూడి మార్కెట్ యార్డ్ ను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అందరితో కలిసి ముందుకు తీసుకువెళతామని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'రైతులు, ప్రజల బహిరంగ ప్రయోజనాల కోసం ఇక్కడ రూ.10.35 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డుకు శాశ్వతంగా ఆదాయాన్ని సమకూర్చే దుకాణాల సముదాయం, రైతు బజారు కూడా నిర్మాణం పూర్తి కావచ్చునట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గొల్లపూడి ఏ.ఎం.సి ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోందన్నారు. దీనికి భూములు ఇచ్చిన గొల్లపూడి రైతుల త్యాగఫలం స్ఫూర్తిదాయకం అన్నారు. గొల్లపూడి ఏ.ఎం.సి కమిటీని అభినందించారు. కూటమి సర్కారు సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు బంధు ప్రభుత్వంగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా, రైతులకు రూ. 20,000 ఇస్తామని ప్రకటించగా, మొదటి విడతగా రూ. 7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ ఇన్ పుట్ సబ్సిడీని కూడా అందిస్తోందన్నారుమొంథా తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తక్షణ సహాయంగా ప్రతి కుటుంబానికి రూ. 25,0000 ఆర్థిక సహాయం అందించిందన్నారు. ఉల్లిపాయల ధరలు పడిపోయినప్పుడు, ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, రైతులకు మద్దతు ధరను అందించిందని, అదే విధానాన్ని టమాటాలు, పచ్చిమిర్చి, మామిడికాయలు వంటి ఇతర ఉత్పత్తులకు కూడా అనుసరిస్తోందన్నారు.

నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, కొత్త ప్రాజెక్టులను నిర్మించడం, పాత ప్రాజెక్టులను పునరుద్ధరించడం ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

రైతులకు వారి ఉత్పత్తులకు సరైన ధర లభించేలా చూడటానికి, ప్రభుత్వం మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించిందని తెలిపారు.

రైతులకు ఆర్థిక భద్రత కల్పించడానికి, ప్రభుత్వం వివిధ రకాల బీమా పథకాలను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తుందన్నారు. యువతను వ్యవసాయ రంగం వైపు ఆకర్షించడానికి, ప్రభుత్వం వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించాలని నిర్ణయించిందని, రైతులకు విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, టిడిపి గొల్లపూడి గ్రామ అధ్యక్షుడు నూతలపాటి వెంకటేశ్వరరావు (నారద), విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లమూడి చలపతిరావు, మాజీ ఎంపిపి జగన్ మోహన్ రావు లతో పాటు గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరక్టర్లు, సభ్యులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఫిట్ ఫర్ ఇండియా కార్యక్రమంలో రూరల్ పోలీసులు





**చిలకలూరిపేట నవంబర్ 9 లక్ష్యం న్యూస్**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఫిట్ ఫర్ ఇండియా కార్యక్రమం కింద చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో యోగ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సుబ్బా నాయుడు, రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్, యడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.అధికారులు యోగ చేసుకుంటూ శారీరక దృఢత్వంతోపాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బందిఉత్సాహంగా యోగాభ్యాసం చేశారు.

# బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలి



**.గుంటూరు నవంబర్ 9 (లక్ష్యం న్యూస్)**

.అమరావతి రోడ్డు హిందూ ఫార్మసీ కళాశాలలో ఆదివారం బ్రాహ్మణ కార్తిక వన సమారాధన కార్యక్రమం వైభవంగా జరిగింది .వేద పండితుల శాస్త్ర మంత్రోచ్చరణల మధ్య సాగిన ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా గజల్స్ శ్రీనివాస్ హాజరయ్యారు. బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికిబ్రాహ్మణ ప్రతినిధులు .మేధావులు హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి, వెంకటకృష్ణ ,శ్రీధర్ ,గంగాధర్, తోళ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వన సమారాధన వైభవంగా నిర్వహించారు .అనంతరం గజల్స్ శ్రీనివాస్ మాట్లాడారు. బ్రాహ్మణులంతా ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుత సాఫ్ట్వేర్ రంగంతో పాటు ,అన్ని రంగాల్లోనూ ప్రవేశించాలన్నారు .తోటి పేద బ్రాహ్మణ కుటుంబీకులను ఆదుకునేందుకు బ్రాహ్మణ వర్గం ముందుండాలన్నారు. విద్య ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ,ప్రైవేటు రంగాల్లో బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తును బ్రాహ్మణ యువత పొందాలని గజల్స్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక



ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పి జి ఆర్ ఎస్ అర్జీల పై జిల్లా అధికారులతో సమావేశం

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోదకుమార్,ఐ. ఏ.ఎస్.,

**బాపట్ల,నవంబర్09(లక్ష్యంన్యూస్)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్ లో మరియు మండల తహశీల్దార్ల కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునని, %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి వెంకట కుమారి.

**చిలకలూరిపేట నవంబర్ 9 లక్ష్యం న్యూస్**

చిలకలూరిపేట కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా బొప్పూడిలోని శ్రీప్రసన్నాజనేయ కళ్యాణ మండలంలో జరిగిన కార్తీక వనభోజన మహోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట కుమారి ని సన్మానించి అభినందలు తెలిపారు.అనంతరం వెంకట కుమారి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూత ఇస్తూ వారి చదువు కోసం సహాయం అందించటం మంచి పరిణామం అని ఇలా అందరూ ఒకరికి ఒకరు చేయూత ఇవ్వాలని అని ఆమె చెప్పారు. గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించటంలో అందరూ కృషి చేయటం చాలా సంతోషకరం అని మా కుటుంబానికి అండగా నిలబడి



గెలిపించినందుకు అందరికీ రుణపడి వుంటానని తెలిపారు.రాజకీయలో ఉంటూ ప్రజలందరికీ సేవ చేయటం గొప్ప అవకాశం ఇచ్చినందుకు సంతోషకారణమని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందిమళ్ల జయమ్మ , తెళ్ల సుబ్బారావు, కాకతీయ సేవా సమితి



అధ్యక్షులు పోట్రూ పూర్ణ చంద్రరావు, ముత్తవరపు సురేష్ బాబు, పెంటేల బాలాజీ, దండా గోపి, కొడాలి వెంకట సుబ్బారావు, మారెళ్ళ ఇందిరా, గుర్రం నాగపూర్ణ చంద్రరావు కాకతీయ సేవా సమితి కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యక్తిగతశుభ్రత, మంచి అలవాట్ల పై అవగాహన కార్యక్రమం



**యడ్లపాడు నవంబర్ 9 లక్ష్యం న్యూస్**

మండలంలోని సొలస, కొండవీడు సంతపేట, కోట, కొత్తపాలెం గ్రామాలలో ఉన్న పాఠశాలలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత మరియు మంచి అలవాట్లపై అవగాహన కల్పించినారు. అవగాహన కార్యక్రమంలో వ్యక్తిగత శుభ్రత మంచి అలవాట్లపై అవగాహన ఇచ్చి దానిలో ఫీడ్బ్యాక్ తీసుకొని చురుగ్గా సమాధానం చెప్పిన వారికి పెన్నులు, పెన్సిల్స్ బహుమతిగా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు, నరేంద్ర సువర్ణ కుమారి, ఉపాధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు మరియు వై. సుధాకర్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# పావులూరి వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి వెంకట కుమారి



**చిలకలూరిపేట నవంబర్ 9 లక్ష్యం న్యూస్**

పట్టణనికి చెందిన పావులూరి వీరయ్య ఇటీవల పరమపదించారు. వారి దశదిన కార్యక్రమంగుంటూరులోని గొట్టిపాటి కళ్యాణ మండపం లో జరుగుతుండగాఆకార్యక్రమానికిమాజీమత్రిశాసనసభ్యులు, ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి హాజరై పావులూరి వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సీపీఐ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం



**గుంటూరు నవంబర్ 9 (లక్ష్యం న్యూస్).**

రాష్ట్రంలో కేవలం 17 నెలల్లోనే రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పులతో కూటమి ప్రభుత్వం ప్రజలను మరిన్ని కష్టాల్లోకి నెట్టేసిందని సిపిఐ జాతీయ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారుకొత్తపేట మల్లయ్య లింగం భవన్ లో ఆదివారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారుసీపీఐ శతవార్షికోత్సవం సందర్భంగా డిసెంబరు 26న ఖమ్మంలో జరగనున్న 'చలో ఖమ్మం' కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు విస్తృతంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నవంబరు 18న సామాజిక న్యాయంపై అన్ని పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే నవంబరు 20 నుంచి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ శతవార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

# కాకాని శివయ్య సన్నిధిలో బారులు తీసిన భక్తులు









**పెదకాకాని, నవంబర్ 9. లక్ష్యం న్యూస్:**

కార్తీకమాసము మూడవ ఆదివారము పురస్కరించుకొని పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ ల్కైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూల్కైనులు నడిపారు. కార్తీకమాస 3వ ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్కె ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూల్కైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. అన్నప్రసాదమునకు భక్తులు విరివిగా విరాళములు సమర్పించినారు. ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, వ్కెద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పోలీసుశాఖ వారు శాంతి భద్రతలను పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఆదివారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.8,00,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## అతివేగంతో వాహనాలు నడపరాదు:సి ఐ రాంబాబు



**బాపట్ల నవంబర్09 (లక్ష్యం న్యూస్)**
ఎస్పీ ఉమామహేశ్వర ఆదేశాలతో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు తన సిబ్బందితో క్లాక్ టవర్ సెంటర్ వద్ద, కార్తీక మాసం పురస్కరించుకొని సూర్యలంక బీచ్ కి వస్తున్న స్టూడెంట్స్ కి ఎవరు కూడా అధిక వేగంతో వాహనం నడప రాదని , ప్రతి ఒక్కరు హెల్మెట్ పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని,మద్యం చేసి డ్రైవింగ్ చేయకూడదని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నిబంధనలు ఉల్లంగించిన వారిపై జరిమానా విధించారు.

## నిచ్చయతాంబూలాల వేడుకలకు విచ్చేసిన

### రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల నవంబర్09(లక్ష్యంన్యూస్)**
రేపల్లె నియోజకవర్గం నగరం మండలం ముత్తుపల్లి అగ్రహారానికి చెందిన మాజీ సైనికుడు చందు సీతారాం గారి కుమార్తె స్వాతి, శ్రీనివాస్ ల నిచ్చయతాంబుల వేడుకలకు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని కాబోవు వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిజాంపట్నం మండలం సొసైటీ చైర్మన్ మైలా రామ నరేష్, రాష్ట్ర మాజీ సైనిక కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## మంత్రి కొలుసు పార్థసారధి రక్షణ ఎస్ఐ ఆకస్మిక మృతి

**కృష్ణాజిల్లా,లక్ష్యం న్యూస్09/11/2025**
మంత్రి సారథి మచిలీపట్నం నుండి నూజివీడు వెళుతుండగా... గుడివాడ సమీపంలో రక్షణగా ఉన్న ఎస్ఐ రంగనాథరావుకు అనారోగ్యం.ఎస్సై రంగనాథరావును గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిన సహచర ఎస్కార్ట్ సిబ్బంది.వైద్యులు చికిత్స చేస్తుండగా మృతి చెందిన ఎస్ఐ రంగనాథరావు (60).ఎస్సై రంగనాథరావుకు గతంలో జరిగిన హార్ట్ సర్జరీ... ఆయన స్వస్థలం కృష్ణాజిల్లా అవనిగడ్డ.ఎస్సై రంగనాథరావు మృతదేహాన్ని పరిశీలించిన గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్... పోలీస్ అధికారులు.రంగనాథరావు మృతి విషయాన్ని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేసిన గుడివాడ డిఎస్పి.

## భక్తి, భ్రాతృభావాలతో నిండిన దేవాంగుల వన సమారాధన



- కులదేవతల పూజలతో ఘనంగా దేవాంగుల వన సమారాధన వేడుకలు
- అమరావతి దేవాంగుల కార్తీక వన సమారాధన

**మంగళగిరి నవంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవాంగ కుల బాంధవుల 18వ కార్తీక వన సమారాధన పెదవడ్లపూడి సమీపంలోని డీబిఎన్ గార్డెన్ సపోటా తోటలో అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది.ఉదయం ఉసిరి చెట్టు పూజ, కులదేవతల పూజా కార్యక్రమాలు యుద్ధం అప్పారావు, ఆయన సతీమణి యుద్ధం పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం సభ జరిగింది.అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం మంగళగిరి అధ్యక్షులు బల్ల వెంకటరమణ అధ్యక్షత వహించారు, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఆప్కో చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత, రాష్ట్ర టైలర్స్ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్, వ్యవస్థాపక అధ్యక్షులు నక్కిన చిన్న వెంకటరాయుడు, కొండపల్లి పరమేశ్వరరావు, చంగల మహేష్, పృథ్వి రవి, మచ్చ నిరంజన్ కుమార్, కూర్మా రాహుల్ జీ, యారాసు అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారిలో మొతికి వీర వెంకట సత్యనారాయణ, డాక్టర్ కొసనం కోట నాగశ్యామలరావు, అల్లక తాతారావు, అల్లక నమఃశివాయ, పాలకమండలి కార్యవర్గ సభ్యులు ఉన్నారు.సాయంత్రం వరకు మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులు అధికంగా పాల్గొని, పూజా కార్యక్రమాలు, సత్సంగాలు, వినోదాలతో ఆనందంగా గడిపారు.

### కార్తీక మాస వన సమారాధన

## కార్యక్రమాలలోపాల్గొన్న డాక్టర్ గజ్జల.



లక్ష్యం న్యూస్రాజుపాలెం :-మండలం లోని కొండమోడు లోనీ శ్రీ ముచికుంద మహర్షి ఆశ్రమం ఆవరణ లో పిడుగురాళ్ళ కు చెందిన కొండవీటి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన 34వ కార్తీకమాస వన సమారాధన వార్షికోత్సవ కార్యక్రమంలో అదేవిదంగా దేవరంపాడు నేతి వెంకన్న స్వామి దేవస్థాన ఆవరణలో వడియ రాజులు ఏర్పాటుచేసిన కార్తీకమాస వన సమారాధన కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జి డా.గజ్జల భార్గవ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.గజ్జల భార్గవ రెడ్డి మాట్లాడుతూ కార్తిక మాసమంలో నిర్వహించే వభోజనాలకు ఆధ్యాత్మిక%శీ%గా,ఆరోగ్యపరంగా ఎంతో విశిష్టత ఉందన్నారు. బంధుమిత్రులుఅందరూ ఒకచోట కలసి సామాజిక ఐక్యమత్యం పెంపొందించుకోవటానికి దోహదపడుతుందని తెలిపారు.

# దుర్గ గుడికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు







**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్ 09/11/2025**
కార్తీక మాసం ఆదివారం అవటంవల్ల దుర్గ గుడికి పెద్ద ఎత్తున పోటెత్తిన భక్తులు ఆదివారం ఉదయం 11:30 నుంచి 2 గంటల 30 నిమిషాల వరకు అంతరాలయ దర్శనాలు నిలిపివేసిన ఆలయ అధికారులు . క్యూలైన్లో ఉన్న చంటి పిల్లలు వృద్దులు కోసం ప్రత్యేక ఏర్పాట్లు పాలు,ప్రసాదాలు పంపిణీ చేయమని అధికారులకు తెలియచెప్పిన ఆలయ కార్య నిర్వహణ అధికారి శీను నాయక్ ఆదేశాలు కార్తీక ఆదివారం శెలవు రోజు కావడంతో భక్తులు అత్యధిక సంఖ్యలో దుర్గ గుడికి తరలివచ్చారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో కార్తీక వన సమారాధన (వనభోజనాలు) కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయానికి విచ్చేసిన భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె. శీనా నాయక్ ఉదయము నుండే ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.భక్తుల రద్దీని నియంత్రించేందుకు సజావుగా దర్శనం కల్పించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఆదివారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు అంతరాలయ దర్శనాలను రద్దు చేశారు. అదేవిధంగా, అత్యంత రద్దీ సమయాలలో అన్ని విఐపి సిఫార్సు దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు నిరంతరాయంగా త్రాగునీరు, ఉచిత ప్రసాదము, అన్న ప్రసాదము, పాలు అందించవలసిందిగా కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవడమైనది. భక్తులందరూ ఈ మార్పులను గమనించి, ఆలయ అధికారులకు సహకరించాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి శీనా నాయక్ కోరడమైనది..

## ఇప్పటంలో ఘనంగా గౌడ కార్తిక వన సమారాధన మహోత్సవం













**గౌడ సంఘం బలోపేతంతో ఆర్థిక,సామాజిక,రాజకీయ అభివృద్ధి సాధ్యం**
**రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి**
**గౌడ కార్తిక వన సమారాధన సమైక్యతకు దోహదపడుతుంది**
**వన సమారాధన ఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు**

మంగళగిరి నవంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)
సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం ప్రతినిధులుమంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం కార్తిక వన సమారాధనలు గౌడ సంఘ ఐక్యతకు,సభ్యుల మధ్య స్నేహపూరిత వాతావరణం పెరగడానికి,సంఘ పటిష్టతకు ఎంతగానో ఉపయోగపడతాయనిరాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి అన్నారు.ఆదివారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఇప్పటం మామిడి తోటలో మంగళగిరి నియోజకవర్గ కార్తీక గౌడ వనసమారాధన మహోత్సవంఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి గౌడ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ కార్తిక వన సమారాధన సందర్భంగా గౌడ కుటుంబీకులు అందరూ కలిసి వన సమారాధన జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆత్మీయులందరూ ఒకచోట చేరడంవలన సంబంధాలు బాంధవ్యాలు పెరుగుతాయని అన్నారు. ఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూగౌడ కార్తీక వన సమారాధన సంఘ ఐక్యతకు సభ్యుల మధ్య స్నేహపూరిత వాతావరణం పెరగడానికి సంఘ ప్రతిష్టతకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.గౌడ కుటుంబ సభ్యులు వారి చదువుల విషయం వెనుకబడిన పిల్లలకు ఆర్థిక సహకారం అందించటంతో పాటు గౌడ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఐదు మంది పేద విద్యార్థులకు పదివేల చొప్పున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. వివిధ ఆటపాటలలో పాల్గొని విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా శేషగిరి, కౌండిన్య ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు వాకా రామ్ గోపాల్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం గౌరవ సలహాదారు జోగి నాగేశ్వరరావు,కంచర్ల కాశయ్య, లచ్చి తులసి దాసు, వాకా మాధవరావు,కంచర్ల రాజేష్, జూపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాత బకాయిలు చెల్లించాలి.. జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలి

### - బిబి ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోటిరెడ్డి డిమాండ్

మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 09 ఆదివారం (లక్ష్యం న్యూస్) 104 సేవలు అందించే సిబ్బందికి అరబిందో నుండి రావాల్సిన బకాయిలు అనగా గ్రాట్యువిటీ ఎర్న్ లీవ్ లు డబ్బులు విషయం లో అన్యాయం జరిగింది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందొ నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని సిఐటియు అనుబంధ ఆంద్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కోటిరెడ్డి. డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో 104 సేవలు అందించే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా లో గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవని గా పేరుతెచుకున్న 104 వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు వలలో చిక్కుకొన్నారని, చాలని వేతనాలు తో ఉద్యోగాలు చేస్తున్నారన్నాఉ. ప్రస్తుత యాజమాన్యం అయిన భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగుల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోకుండా, ఉద్యోగుల మీద తీవ్రమైన ఒత్తిడి పెట్టి పనిచేయిస్తూ నిబంధనలను ఏ మాత్రం పాటించటం లేదని ఆరోపించారు. ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ, పే స్లిప్స్ కూడా ఇప్పటి వరకు ఉద్యోగులకు అందచేయదని, ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు, యాజమాన్యం, యూనియన్ ప్రతినిధులు తో మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డి.ఈ.ఓ లకు ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జీవో ప్రకారం రూ.18,500 జీతం ఇవ్వాలని, 104 లో ఫార్మాసిస్ట్ ని నియమించాలని, అప్పటివరకు డి.ఈఓ లకు డ్రగ్స్ నిర్వహణ బాధ్యతలు తప్పించాలన్నారు. 2020 తరువాత జాయిన్ అయినా వారికి ఎవరికి జీతాల పెంపు లేనందున గత ఐదున్నర సంవత్సరాలుగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, కావున అందరికీ ప్రస్తుత అవుట్ సోర్సింగ్ జీఓ 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, 5 సంవత్సరాలనుండి సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు చెయ్యాలన్నారు. ఉద్యోగులకు క్యాజువల్ లీవ్ లు అమలు చెయ్యాలని, పి.యఫ్, ఇ యస్.ఐ లో విధించిన కోతలు సరిచేసి యాజమాన్యం వాటా యాజమాన్యం చెల్లించాలన్నారు. ఉద్యోగులకు హెల్త్ కార్డు లు ఇప్పించాలని, వెహికిల్ కి ఇన్సూరెన్స్, ఫిటినెస్ లు వెంటనే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ ఎస్కె. జిలాని, కార్యదర్శి డి. బాలు, కమిటీ సభ్యులు ఎస్కె. సుభాని, బాలకిరణ్, సత్యానందం, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోటిరెడ్డి, పాల్గొన్న సిబ్బంది

## జిల్లాలో క్షేత్ర పర్యటనకు ట్రెయినీ ఐఏఎస్ లు

**ఎన్టీఆర్ జిల్లా,లక్ష్యం న్యూస్ 09/11/2025**
- ట్రైనీ ఐఏఎస్ లకు మార్గనిర్దేశనం చేసిన కలెక్టర్ డా. జ.లక్ష్మీశ



క్షేత్ర పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ లు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవాలని.. ఈ అవగాహన మున్ముందు విధి నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికారులు మూడు బృందాలుగా ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ట్రెయినీ ఐఏఎస్ లకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమావేశం నిర్వహించి.. ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ (ఎఫ్ఎస్ఆర్పీ) కింద ఆరు రోజుల క్షేత్ర పర్యటనను విజయవంతంగా పూర్తిచేసేందుకు మార్గనిర్దేశనం చేశారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, మండలాలు, గ్రామాల వివరాలతో పాటు సాంస్కృతికంగా, పర్యాటకంగా కీలక ప్రాంతాల గురించి వివరించారు. నిర్దేశ టూర్ షెడ్యూల్ కు అనుగుణంగా జరిగే క్షేత్ర పర్యటనలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం... ఇలా వివిధ శాఖల అధికారులతో సమావేశాలతో పాటు స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా క్షేత్రస్థాయిలో ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన పెంపొందించేలా నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు వంటి వాటి సందర్శనతో పాటు స్వయం సహాయక సంఘాలు, హస్తకళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో సమావేశాలతో ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులు, సహజ వనరుల నిర్వహణ తదితరాలపైనా అవగాహన పెంపొందించుకునేలా చూడాలన్నారు.సమావేశంలో డీఆర్ఏఏ పీడీ ఏఎన్ఏవీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన వివిఐటియు బాలోత్సవ్- 2025











**పెదకాకాని, నవంబర్ 9 లక్ష్యం న్యూస్ :**
మూడు రోజులపాటు వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటియు బాలోత్సవ్ 2025 వేడుకలు బాలబాలికల తీపి గుర్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధురానుభూతుల మధ్య ఘనంగా ముగిసాయి. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటిలో మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలకు దేశవ్యాప్తంగా వందలాది పాఠశాలల నుండి వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు పోటీలలో పాల్గొనగా మూడు రోజులపాటు 25000 మంది ప్రేక్షకులు ఈ వేడుకకు హాజరయ్యారు. 20అంశాలు 61 విభాగాలుగా జరిగిన ఈ పోటీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతోపాటుగా రెండు ప్రత్యేక బహుమతులను పోటీదారులకు అందించారు. బాలల వికాసం సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయుటలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలకు తొలి రోజు నుండి విశేష స్పందన లభించి బారీ స్థాయిలో జనసందోహం హాజరయ్యారు. మూడు రోజులపాటు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. చివరి రోజయిన మూడవరోజు విచిత్ర వేషధారణ, శాస్త్రీయ, జానపద బృంద నృత్యాల నడుమ వివిఐటియు ప్రాంగణం కోలాహలం నెలకొన్నది. జానపద నృత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలు ఊగించాయి. 52 బృందాలు 3 వేదికల వద్ద జాతర వాతావరణాన్ని సృష్టించాయి. 36 శాస్త్రీయ నృత్య బృందాలు 2 వేదికలపై ఉత్సాహంగా సాగాయి. విచిత్ర వేషధారణ పోటీలలో పాల్గొన్న చిన్నారులు విశేషంగా ఆకర్షించారు. వారు ప్రదర్శించిన ప్రదర్శనలు తెలుగు కళలను సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉన్నాయి. మట్టిలో బొమ్మలు, కాగితపు చేతి బొమ్మలు అంశాలలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొని ఆకృతులను రూపొందించారు. మూడు రోజులపాటు జరిగిన సమాజానికి హితవు పలికే విధంగా వారి ప్రదర్శనలు చేసారు. బాలోత్సవ్ విజయవంతం కావటంలో వివిఐటి విశ్వవిద్యాలయం శాక్, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి. విద్యార్థుల కృషి అభినందనీయమని బాలోత్సవ్ లో పాల్గొని ఈమూడు రోజులు సంతోషంగా గడిపిన విద్యార్థులు అంతే సంతోషంతో లక్ష్యాలను కూడా సాధించాలని వివిఐటియు ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ అన్నారు. మూడు రోజులలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డా? పాపినేని శివశంకర్, వివిఐటియు వైస్ ఛాన్సలర్ రాంబాబు కొడాలి. రిజిస్ట్రార్ డా? వై. మల్లికార్జునరెడ్డి, బాలోత్సవ్ కన్వీనర్ డా? కె. గిరిబాబు బహుమతులు అందచేసారు.

## ఘనంగా ఈదేశ మాజీ రాష్ట్రపతి కె ఆర్ నారాయణన్

# 20 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

ధైర్యం పట్టుదల ఆత్మవిశ్వాసం కలిగినటువంటి వ్యక్తి ఈ దేశ మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ అని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.

**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 09 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**
పట్టణంలోని పార్క్ సెంటర్ నందు గల రజక వృత్తిదారుల సంఘ కార్యాలయం నందుఈదేశా మాజీ రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ 20 వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు తెలియజేశారు.ప్రసాద్ మాట్లాడుతూ కె.ఆర్ నారాయణన్ కేరళలోని ఉర్ఝుపూర్ అనే గ్రామంలో ఒక దళిత కుటుంబంలో జన్మించి పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగినటువంటి గొప్ప మహానుభావుడు అని ఈ దేశానికి 10 వ మాజీ రాష్ట్రపతిగా పనిచేయడం జరిగిందని.ఆయన ఈ దేశంలో మొట్ట మొదటి దళిత రాష్ట్రపతి అని సమాజంలోని కులాల



సామాజిక వివక్షను వ్యతిరేకించిన వ్యక్తి కె.ఆర్.నారాయణన్ అని ఆయన సేవలను కొనియాడారు.శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ కె.ఆర్.నారాయణన్ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపన కృషి చేయాలి అన్నారు. రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ కె.ఆర్.నారాయణన్ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మాచర్ల టౌన్ ఉపాధ్యక్షులు డి.శంకర్రావు,రజక వృత్తిదారుల సంఘం మాచర్ల టౌన్ అధ్యక్షులు కల్లూరి అశోక్, చల్లంచర్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.దేశానికి 10వ రాష్ట్రపతిగ పనిచేసి ప్రజల మన్ననలు పొందినటువంటి మహానుభావుడు కేఆర్ నారాయణ అనే ఆయన 1921 ఫిబ్రవరి 4న కేరళలోని విఝూరుపూర్ గ్రామంలో జన్మించి చిన్ననాటి నుండి పట్టుదలతో చదువుకొని లండన్లో స్కూల్లో ఎకనామిక్స్ రాజకీయ శాస్త్రాన్ని అధ్యయం చేసినటువంటి వ్యక్తి నారాయణ అని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ బిజినెస్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుమ్ముడు ప్రసాద్ అన్నారు.

# కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనం మహోత్సవం






చిలకలూరిపేట నవంబర్ 9 లక్ష్యం న్యూస్
చిలకలూరిపేట కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ముందుగా ప్రత్తిపాటి వెంకట కుమారి, డాక్టర్ కందిమల్ల జయమ్మ, మహిళా కార్యదర్శి మారెళ్ళ ఇందిరా, దండా విజయ శ్రీ, రాష్ట్ర నాయకులు కలసి జ్యోతి ప్రజ్వలన చేసి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రతిపాటిపుల్లారావు సతీమణి వెంకట కుమారి, ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొడాలి వెంకట సుబ్బారావు, చిలకలూరిపేట మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ కందిమల్ల జయమ్మ, కాకతీయ సేవా సమితి గౌరవ అధ్యక్షులు తేళ్ళ సుబ్బారావు, రాష్ట్ర కాకతీయ సేవా సమాఖ్య ఉపాధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, చిలకలూరిపేట కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పి పూర్ణచంద్రరావు, చిలకలూరిపేట కాకతీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి దండా గోపి, రాష్ట్ర కాకతీయ సేవా సమాఖ్య కోశాధికారి కొరపాటి అయోధ్య రామారావు, రాష్ట్ర కాకతీయ సేవా సమాఖ్య మహిళా విభాగం కార్యదర్శి కనుమూరి రాజ్యలక్ష్మి, జనసేన రాష్ట్ర నాయకులు పెంట్యాల బాలాజీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చిలకలూరిపేట కాకతీయ సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ సంవత్సరం పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించటాన్ని వారు అభినందించారు. ఇదేవిధంగా పేద విద్యార్థులకు చదువుకోడానికి ఆర్థిక సహాయం కొనసాగించాలని వారు కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముతవరపు సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు తాను స్వయంగా అందిస్తానని వివరించారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని 1500 మంది రైతులు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో 20 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీచేశారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో జాగ్రత్త



బ్రెయిన్ స్ట్రోక్ చర్చా శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ విజయ

**లక్ష్యం న్యూస్ గుంటూరు**
అధిక రక్తపోటు, మధుమేహం, ఒత్తిడి, ధూమపానం, అధిక బరువు వంటి కారణాలతో వయసుతో సంబంధం లేకుండా యువతలో కూడా బ్రెయిన్ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ విజయ తెలిపారు. ఆదివారం మంగళగిరి ఎయిమ్స్ లో ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, మంగళగిరి ఎయిమ్స్ న్యూరాలజీ విభాగం సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్ట్రోక్ పై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 18 లక్షల మంది పక్షవాత బారిన పడుతున్నారని తెలిపారు. ప్రజల్లో అవగాహన లోపం, వైద్యం ఆలస్యమైన ప్రాణనష్టం కూడా జరుగుతుందని తెలిపారు. పక్షవాతం వచ్చే ముందు ఆకస్మికంగా సమతుల్యత కోల్పోవడం,చూపు మందగించడం, ముఖం ఒకవైపు వంకర పోవటం,చేయి లేదా కాలు బలహీనత లేదా మొద్దుబారడం మాటలు తడబడడం లేదా మాట్లాడలేకపోవడం వంటి లక్షణాలు కనబడితే వెంటనే సమీప స్ట్రోక్ రెడీ హాస్పిటల్ కు వెళ్ళాలని తెలిపారు. సుమారు 20 నుంచి 30 శాతం మంది 50 సంవత్సరాల లోపే పక్షవాతానికి గురవుతున్నారని గుర్తు చేశారు.పక్షవాతం మొదలైన 4 గంటల లోపల ఆసుపత్రికి చేరుకోవడం ద్వారా మెదడును రక్షించవచ్చు అన్నారు. దీర్ఘకాలిక వైకల్యాన్ని నిరోధించవచ్చని తెలిపారు. 60 సంవత్సరాల వయసు తర్వాత ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆమే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొ. సుశీల్ శర్మ ప్రొ. దీప్తి, కల్నల్ శశికాంత్ తుమ్మ, డా. ముత్తు వెంకటాచలం, %xూా% సెక్రటరీ, డా.అరవింద్ శర్మ, డా.అలెక్స్ రిబెల్లో, డా.టి.అశోక్ వర్ధన్ రెడ్డి, డా.వివేక్ లంక, డా.సుధీర్ చక్రవర్తి, మేజర్ జనరల్ డా.ఎస్.కుమారవేలు, డా.రాజశేఖర్ , డా.రౌనక్ కుమార్ పాల్గొన్నారు

# యర్రబాలెంలోని శ్రీకృష్ణుడి ఆలయం పునః నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ రూ.5 లక్షలు విరాళం

- మంత్రి నారా లోకేష్ పంపించిన రూ. 5 లక్షలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన నాయకులు
- మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు





**మంగళగిరి నవంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలోని యాదవపాలెంలో ఉన్న శ్రీకృష్ణుడు ఆలయం పునః నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ విరాళం అందించారు. ఆదివారం మంత్రి నారా లోకేష్ పంపించిన రూ. 5 లక్షల విరాళాన్ని స్థానిక నాయకులు కమిటీ సభ్యులకు అందజేశారు. దేవస్థానం ఆలయం పునః నిర్మాణానికి సహకరించిన మంత్రి నారా లోకేష్ కు యర్రబాలెం గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా , మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, శ్రీకృష్ణుడు యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడు మంత్రి నారా లోకేష్‌కు ఉండాలని కోరారు. భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక శక్తిని అందించేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆలయంకు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ కృష్ణుడు ఆలయం పున:నిర్మాణంలో ప్రజలు, భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో పాత్రులు కావాలని కోరారు. శ్రీకృష్ణుడి ఆలయం పునః నిర్మాణానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చావలి ఉల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకరావు, ఆకుల పానకాల రావు, గడదాసు రంగారావు, అర్థాల పిచ్చయ్య, కర్నాటి సత్యనారాయణ, తోట శ్రీను, తోట సురేష్, మిర్యాల సత్యనారాయణ, యలమంచిలి పద్మజ, అప్పల శాంతి, దానబోయిన శివశంకరరావు, రుద్రు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాపు కళ్యాణ మండప నిర్మాణానికి వంగవీటి రంగా పేరుతో రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించిన.వసంత కృష్ణ ప్రసాద్



మైలవరంలో శ్రీ కృష్ణదేవరాయ ఛారిటబుల్ సొసైటీ మైలవరం పట్టణ కాపు సంఘం కార్తీక వనసమారాధన కార్యక్రమంలో జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేదల పక్షపాతి, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంపద అయిన మైలవరం పట్టణంలో దివంగత వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని నెలకొల్పిన అవకాశం తనకు ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ పరిధిలో కాపు సామాజిక వర్గానికి తగు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. అందరం అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పేర్కొన్నారు. ఎటువంటి విభేదాలు లేకుండా అందరం సమైక్యంగా ముందుకు వెళ్ళాలని, జాతి నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





వన భోజల కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూన్న డా.గజ్జల.

# మానవత్వం చాటిన డాక్టర్ గజ్జల..



గాయ పడిన వ్యక్తి కి ప్రథమ చికిత్స అందిస్తున్న డా.గజ్జల

లక్ష్యం రాజుపాలెం :మండలం లోని నెమలిపూరి గ్రామం వద్ద హైవే రోడ్డుపై బాపట్ల కు చెందిన వ్యక్తి యాక్సిడెంట్కు గురై రోడ్డుపై ఉన్న వ్యక్తిని అటుగా వెళుతున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తడాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ప్రథమ చికిత్స అందించి మానవతాన్ని చాటుకున్నారు.మెరుగైన చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

# యార్డ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

తాడికొండ నవంబర్ 9(లక్ష్యం)



నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గ యార్డ్ చైర్మన్,పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం ఆదివారం చేశారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆయన అన్నారు.పోలవరం, రాజధాని ,పట్టిసీమ గురించి మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసక పాలన గురించి వివరించారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నీలాల ధనలక్ష్మి కృష్ణారావు,జనసేన తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ బేతపూడి విజయ్ శేఖర్,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కంతేటి బ్రహ్మయ్య యార్డ్ కార్యదర్శి పి .రజిని తదితరులు పాల్గొన్నారు.

## కాదులూరులో కోటి సంతకాల సేకరణ చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య..



లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )నవంబర్ 09:
ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ ఆదివారం తడ మండలంలోని కాదులూరు గ్రామంలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకున్న నిరంకుశ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి కాదులూరు గ్రామానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు స్థానిక వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం కాజులూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి,ప్రతి ఇంటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మునీష్ రెడ్డి,వైసీపీ తడ మండల అధ్యక్షులు ఆర్ముగం,వైసీపీ నాయకులు వెంకటకృష్ణ రెడ్డి,గోపాల్ రెడ్డి,నంద రెడ్డి,కిలివేటి విజయ్,చెంచుకృష్ణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ




**పెదకాకాని, నవంబర్ 9. లక్ష్యం న్యూస్ :**
మండలం కేంద్రమైన పెదకాకాని గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సారధ్యంలో కూటమి ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు విద్యను, వైద్యాన్ని దూరం చేయాలని మెడికల్ కాలేజీ లను మరియు హాస్పటలను ప్రైవేటీకరణ చేయాలని కూటమి ప్రభుత్వం భావించింది. దీనికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్విరామంగా పెదకాకాని గ్రామంలో సంతకాలను సేకరించడం జరిగింది అని మండల అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తాడి బోయిన వేణుగోపాల్ , గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకర కృష్ణారెడ్డి , జడ్పిటిసి సభ్యురాలు గోళ్ల జ్యోతి , వైఎస్ఆర్సిపి మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ నజీర్ , సయ్యద్ పటాన్ , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గోళ్ళ జోసెఫ్ , ఆలపాటి రాఘవ , సుంకర నర్సిరెడ్డి , ఎడ్లపల్లి రమేష్ , వాసిమల్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధనలో శాసనసభ్యులు కన్నా..





సత్తెనపల్లి,నవంబర్ 9(లక్ష్యం న్యూస్): సత్తెనపల్లి పట్టణం పిడుగురాళ్ల రోడ్ వాసవి గార్డెన్స్ నందు బులియన్ మర్చంట్ అసోసియేషన్ సత్తనపల్లి వారి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, పట్టణ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు...

## వల్లెం చెన్నయ్యకు నివాళులర్పించిన డాక్టర్ భార్గవరెడ్డి



సత్తెనపల్లి,నవంబర్ 9(లక్ష్యం న్యూస్): సత్తెనపల్లి పట్టణంలోని 21వ వార్డుకు చెందిన నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వల్లెం నరసింహారావు తండ్రి వల్లెం చెన్నయ్య రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ పరమపదించారు. సమాచారం తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డిచెన్నయ్య నివాసానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ పోస్టర్ను ఆవిష్కరించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి...




సత్తెనపల్లి,నవంబర్ 9(లక్ష్యం న్యూస్): సత్తెనపల్లి వైసీపీ కార్యాలయంలోప్రజా ఉద్యమ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి...ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ...ఈనెల 12వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ ర్యాలీ కార్యక్రమం అన్ని నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నామని, నాడు జగనన్న ప్రభుత్వంలోప్రతి జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ ఉండాలని జగనన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ తీసుకువచ్చి, 7 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని, 4 మెడికల్ కాలేజీలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని,6 కాలేజీలు వివిధ దశల్లో ఉన్నాయని, వీటికి 5వేల కోట్లు ఖర్చు పెడితే అందుబాటులోకి వస్తాయని, తద్వారా ప్రతి జిల్లాకి ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి వస్తుందని, ప్రతి పేదవాడికి వైద్య విద్య, వైద్యం చేరువులో ఉంటుందని,నేడు చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవాడికి వైద్య విద్యను, వైద్యాన్ని దూరం చేస్తున్నారని, ఈ ప్రైవేటీకరణను వైఎస్ఆర్సీపీ వ్యతిరేకిస్తుందని, ప్రైవేటీకరణ ఆపేంతవరకు పేదల తరఫున జగనన్న ఆధ్వర్యంలో పోరాడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వన సమారాధన సమసమారాధన

# పీఠ వ్యవస్థాపకురాలు శ్రీమతి సుగుణ శర్మ

**తాడికొండ, నవంబర్ 09(లక్ష్యం)**
మండల కేంద్రమైన తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం ఆధ్వర్యంలో సుదీర్ఘకాలంగా కార్తీక మాసంలో జరుగుతున్న కార్తీక వన సమారాధన ఆదివారం స్థానిక కామాక్షి గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో చింతలపూడి సాంబశివరావు సావిత్రిల కుమారుడు శ్రీహరి దాతృత్వంతో తాడికొండ భవాని పీఠ వ్యవస్థాపకులు గురూజీ నాగ కోటేశ్వర శర్మ ధర్మపత్ని సుగుణల పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్భంగా కార్తీక దామోదర పూజ,శ్రీ రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి,శ్రీ కేదారేశ్వర స్వామి వ్రతాలు జరిగాయి.అనంతరం కార్తీక వన సమారాధన జరిగింది.ఈ కార్యక్రమంలో భవాని పీఠ ప్రత్యేక సలహాదారులు శ్రీమతి మల్లిక కిషోర్,శ్రీమతి సుభాషిణి దినేష్, శ్రీమతి శర్వాణి బాలాజీ శర్మలు పాల్గొన్నారు.సుభాషిణి దినేష్ శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించగా శర్వాణి బాలాజీ శర్మలు వశిష్టత్వం నిర్వహించగా శ్రీ కిషోర్ మల్లిక లు కార్యక్రమాలను వన సమారాధనను పరివేక్షించి నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి భవాని పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో వన సమారాధన అనే మహత్తరమైన కార్యక్రమంలో ఆధ్యాత్మికతో పాటు శాస్త్రీయత కూడా ఇమిడి ఉందని అన్నారు. మనం తినే పదార్థాలలో సహజ సిద్ధమైనటువంటి వన సంపద నుండి ఆక్సిజన్ సంప్రాప్తమై మనం తినే పదార్థాలు ఉన్నతంగాను ఆశయంతో కూడుకున్నవి గాను ఉంటాయి.సంవత్సరానికి ఒకసారి అయినా ఇలాంటి భోజనం తినడం వలన సంవత్సరం పొడుగునా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంపూర్ణమైన ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకున్న ఫలితం దక్కుతుంది అని అన్నారు. అంతేకాక మనుషుల్లో ఉన్న, లేమి స్థితులను లేకుండా సమతుల్యం పాటించేదే వన సమారాధన అని



అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భవాని పీఠ వ్యవస్థాపకురాలు సుగుణ శర్మ మాట్లాడుతూ మహిళలు ఈ కార్తీకమాసంలో చేసే నిరంతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు తమ కుటుంబ యజమాని,కుటుంబ సభ్యుల ఉన్నతికి ఉపయోగపడుతుందని అంతేకాక వన సమారాధన సమసమారాధనగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కామాక్షి గ్యాస్ ఏజెన్సీ అధినేత శ్రీమతి నూతలపాటి సుధారావు మాట్లాడుతూ తాడికొండ భవాని పీఠం సుదీర్ఘకాలంగా నిర్వర్తిస్తున్న అన్ని కార్యక్రమాలు అభినందనీయమైనదని, ఆదర్శనీయమని ఆమె అన్నారుఈ కార్యక్రమంలో భవాని పీఠ సభ్యులు ఆనంద కిషోర్,పుర ప్రముఖులు డాక్టర్ కృష్ణ, లక్ష్మీనారాయణ,ఆర్యవైశ్య సంఘ నేతలు గుండా వెంకటప్పయ్య, సుబ్బారాయుడు,శ్రీకాంత్,ప్రవీణ్ శ్రీమతులు శ్రీదేవి,వరగాని లక్ష్మి, శ్రీమతి సత్యవతి,శ్రీమతి రత్నకుమారి,నగరాజ కుమారి, శ్రీమతి వీర కుమారి, కేదార్నాథ్, తరుణ్,కాలిశెట్టి రమేష్,కాలిశెట్టి శంకర్రావు కాలిశెట్టి అశోక్,ప్రముఖ పాత్రకేయురాలు శ్రీమతి కోటేశ్వరి, బండారుపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పోగుల శ్రీనివాస్,శ్రీ భక్తాంజనేయ భజన సమాజం,తాడికొండ శ్రీ శ్రీ





గంగా గౌరీ సమేత కేదారేశ్వర స్వామి శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి క్షేత్ర భక్త బృందము,స్థానిక భద్రావతి సమేత భావనాఋషి స్వామి వారి భక్త బృందము,స్థానిక గోపాలకృష్ణ మందిర భక్త బృందము,పలువురు ప్రముఖులు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ట్రేడ్ యూనియన్ లీడర్ శ్రీ పూర్ణచంద్రరావు(బాబు)అందించిన సేవా కార్యక్రమం అనుపమానమైనది.తాడికొండ భవాని పీఠం వారి కార్తికేయ సేవాదళ్ కు చెందిన అవిరేణి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం జరిగాయి.

# బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలను కాపాడుకుందాం




**బాపట్ల రూరల్ నవంబర్ 09(లక్ష్యం న్యూస్)**
56 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలను కాపాడుకోవాలని, పిపిపి విధానంలో 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వైపుకు తీసుకు వచ్చిన 590 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని, వైద్య విద్యను, అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటుపరం చెయ్యాలనే ఆలోచనలకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఈనెల 9వ తేదీ ఆదివారం బాపట్లలోని ఎన్జీవో హోమ్ హాలులో పిపిపి పేరుతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ జరిగిన సదస్సుకు ప్రముఖ వైద్యులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డా౹౹ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ మాఫియాను ప్రోత్సహిస్తూ 500 ఎకరాలలో నిర్మాణంలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను మరియు 10 ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ మెడికల్ మాఫియాకు కట్టబెట్టాలనే కుట్ర జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మెడికల్ సీట్లను అమ్ముకుంటే నేటి ప్రభుత్వం ఏకంగా మెడికల్ కళాశాలలను అమ్మకానికి పెట్టిందని ఎద్దేవా చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి ప్రసంగిస్తూ విద్య, వైద్య రంగాలు సేవా రంగాలుగా ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలని కోరారు. వైద్య విద్య, వైద్యం ప్రైవేటు పరం అయితే సామాజిక న్యాయం దక్కదని, పేదలు అప్పులు పాలవుతారని , రైతులు ఆత్మహత్యలకు ఖరీదైన వైద్యం కారణమౌతుందని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డా%-% ఎఎ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ కుల, మత రాజకీయాలకు అతీతంగా పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. వైద్య విద్య ప్రైవేట్ రంగంలో ఉంటే అర్హత లేని కోట్లాది రూపాయలు వెచ్చించ గల కోటేశ్వరుల బిడ్డలకే మెడికల్ సీట్లు దక్కుతాయని, అర్హత గల పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఒక్కొక్క ప్రైవేట్ మెడికల్ కళాశాల ప్రతి ఏడాది 100 కోట్ల నుండి 150 కోట్ల వరకు వైద్య వ్యాపారంలో సంపాదిస్తుందని, ఇలాంటి కార్పొరేట్ వైద్య సంస్థలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కట్టబెట్టడం దారుణమన్నారు. 3 లక్షల 29వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో కేవలం 5 వేల కోట్లు ఖర్చు పెడితే 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, 10 ప్రభుత్వ ఆసుపత్రులలో వేలాది మందికి వైద్య విద్య, కోట్లాది మందికి నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించగలమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రోగులలో 50 శాతం మంది ప్రభుత్వ వైద్యాన్ని పొందుతున్నారని కొత్తగా మరో 10 ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు వెనుకబడిన ప్రాంతాలలో వస్తే సమాజ పురోగమనానికి తోడ్పడుతుందన్నారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ వైద్య విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగితినే దళిత, గిరిజన, బలహీన వర్గాల, మైనార్టీల జీవితాల్లో మార్పులు కనబడతాయన్నారు. పది ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 20 వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిస్తాయని, రిజర్వేషన్లు అమలై సామాజిక న్యాయాన్ని శక్తివంతం చేస్తుందన్నారు. ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట అంజి బాబు, సిపిఐ కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి సింగరకొండ, సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, ప్రభుత్వ మెడికల్ కళాశాలల కో కన్వీనర్ డా౹౹ వసుంధర కుర్ర, వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జె. విద్యాసాగర్, సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు, వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ దర్శి విష్ణు శంకర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా౹౹ తవ్వ సురేష్ తదితరులు ప్రసంగించారు. తొలుత బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రాంగణాన్ని వివిధ పార్టీల రాష్ట్ర నేతలు, పరిరక్షణ కమిటీ బృందం, ప్రజా పౌర సంస్థల నేతలు భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారికి అత్యంత సమీపంలో 56 ఎకరాల విస్తీర్ణంలో భవన నిర్మాణాలు ప్రారంభం కావటాన్ని గమనించారు. గత 17 నెలలుగా బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అదనంగా ఎలాంటి నిర్మాణం జరగలేదని, నేడు కొంత ఐరన్ ను పిడుగురాళ్ల మెడికల్ కళాశాలకు తరలించడాన్ని ప్రతినిధి బృందం గుర్తించారిని అన్నారు.

